విశాలాంధ్ర కృష్ణా జిల్లా

విద్యావికాస్‌లో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక విద్యావికాస్ ఇంగ్లీషు మీడియం స్కూల్, ప్రైమరీ, హైస్కూల్ శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావులు కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారు వివిధ నాటికలు, నృత్యం, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

విశాలాంధ్ర, మచిలీపట్నం : స్థానిక ఈడేపల్లి భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, శ్రీ సత్య సాయి బాలవికాస్ పిల్లల సేవా దినోత్సవ సందర్భంగా, స్థానిక ప్రభుత్వ వృద్ధాశ్రమం లో ఆదివారం వృద్ధులందరికీ పండ్లు, స్వీట్లు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ పోతుకూచి అంజనేయ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం డిసెంబర్ మూడో ఆదివారం బాల్ వికాస్ సర్వీస్ డే గా నిర్వహిస్తున్నామన్నారు. చిన్నతనం నుండి పిల్లల్లో విలువలతో కూడిన నడవడిక ఉండాలని, పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండాలని, అందుకు పిల్లలకి, సేవా భావం కలిగి ఉండే విధంగా, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట చెన్నయ్య, డాక్టర్ శ్రీరామ్ మౌనిక, ఎస్. లక్ష్మి భాయ్, గంగాభవాని, శైలజ, శ్రీరామ్ చంద్రమౌళి, కూరాళ్ళ అనిల్, తుర్లపాటి సాయి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-మోపిదేవి : కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకమునకు ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ వాస్తవ్యులు మదునూరు నాగలక్ష్మి 1,00,001, మదునూరు రాజరాజేశ్వరి దేవస్థాన అభివృద్ధి పనుల నిమిత్తం 41,550 రూపాయలు చెక్కు రూపంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ & ఆలయ కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు కి అందజేసినారు దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించినారు. ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూదన్ రావు పాల్గొన్నారు.

అల్పాహారం వితరణ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొమ్మర పరిసరాలు ప్రాంతాలలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బందికి,పల్స్ పోలియో సిబ్బందికి మొత్తం 100 మందికి హెల్త్ అసిస్టెంట్ కె రామాంజనేయులు ఏలూరు కూచిపూడి గ్రామ ప్రముఖులు వలివేటివారు నాగేశ్వరరావు సహకారంతో 100అల్పాహార పొట్లాలు పంపిణీ చేశారు. అలాగే రోటరీ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ హనుమకుమార్ ఆధ్వర్యంలో 21 కేంద్రాల్లోని సిబ్బందికి పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. వీరికివైద్యాధికారి సిహెచ్ రాజేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

కోకిలంబ సామాజిక సేవలు ఆదర్శప్రాయం : గొర్రెపాటి

విశాలాంధ్ర - ఘంటసాల : ప్రముఖ సంఘ సేవకురాలు గుత్తికొండ కోకిలాంబ సామాజిక సేవలు ఆదర్శప్రాయమని జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ తెలిపారు. ఆదివారం కల్లేపల్లిలో ఆమె దినకర్మ సందర్భంగా డాక్టర్ గుత్తికొండ గోపాలరావు - గీతామణి కోకిలంబ దంపతుల చిత్రపటాలకు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. డాక్టర్ గోపాలరావు-కోకిలంబ దంపతులు పలు దశాబ్దాలుగా పలు సామాజిక సేవలు నిర్వహించారని తెదేపా సీనియర్ నాయకుడు వడపాలి సుభాష్ చంద్రబోస్ కొనియాడారు. రెడ్ క్రాస్ కార్యదర్శిగా, వైస్ మెన్ క్లబ్ జిల్లా గ్రామీణ డైరెక్టర్ గా గీత మాత గుత్తికొండ కోకిలంబ ప్రజలకు పలు సేవలు అందించి పలు అవార్డులు పొందారని వారు కొనియాడారు. 2014 లో హైదరాబాదులో డాక్టర్ సి.నారాయణరెడ్డి చేతుల మీదుగా కోకిలంబ సామాజిక సేవా రత్న అవార్డును అందుకున్నారని పేర్కొన్నారు. గీతా మాత మేనల్లుడు మేకా రవీంద్రబాబు, కృష్ణా జిల్లా భాజపా మాజీ అధ్యక్షుడు రాజబాబు, కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, సంఘ సేవకురాలు కొరిడ్డ సుశీల, సర్పంచ్ గుత్తికొండ రాము, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లంపాటి సుధాకర్, తెదేపా నేత బండి సుబ్బారావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తుమార్గంలో చూపిన పయనించాలి : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తే సమాజంలో శాంతి నెలకొల్పేందుకు దోహదపడుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. గన్నవరం మండలం, ముస్తాబాద గ్రామంలోని ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో యేసు దివ్య కారుణ్యమాత పుణ్యక్షేత్ర వద్ద క్రీస్తు జయంతిని పురస్కరించుకుని జూబ్లీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రైస్తవ పాస్టర్, సోదరీమణులు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం, బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియో నిర్మూలకు కృషి చేయాలి : చలసాని

విశాలాంధ్ర-పెదపారుపూడి : పోలియో మహమ్మారిని నిర్మూలించటం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆదివారం అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామ సచివాలయంలో చిన్నారులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సందీప్ తో కలిసి 0-5 సంవత్సరములలోపు వయస్సున్న చిన్నారులకు పోలియో నిర్మూలనకు రెండు చుక్కలు వేసి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంట్రప్రగడ పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బారావు, గ్రామ నాయకులు పొనుగోటి సత్యనారాయణ, చలసాని చక్రపాణి, ఏఎన్ఎం ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

రూ.50 లక్షల సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర-కంకిపాడు : పగటిపూట దొంగతనాలు చేస్తూ ఘరానా మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను కంకిపాడు పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి శభాష్ కంకిపాడు పోలీస్ అనిపించుకున్నారు. కంకిపాడు పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో కృష్ణా జిల్లా గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం పత్తికాయ పాలవలస గ్రామానికి చెందిన ఉన్నాను రాంబాబు (24)) మరో ఆరుగురితో కలిసి ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ పట్టు పడకుండా తిరుగుతున్నాడు. నేరస్తుడు రాంబాబు ఎక్కువగా లాడ్జిల్లో ఉంటూ ఉదయం 10 గంటల సమయంలో బయలు దేరి ఆటోలు బస్సుల్లో తిరుగుతూ పగడిపూట మాటు వేసి ఉండి తాళాలు వేసి నీళ్ల లక్ష్యంగా చేసుకుని వారు తాళాలు ఎక్కడ పెడుతున్నారో గమనించి ఎలాంటి శ్రమ లేకుండా తాళం తీసుకుని లోపలికి ప్రవేశించి బీరువాల్లో దాచిన నగదు బంగారం దొంగిలించి పరారు కావడం ఇతర ప్రత్యేకత త్వరగా పారిపోవడానికి అనుకూలమైన ప్రాంతాలు కనెక్టివిటీ రోడ్లు ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడటం ఇతను ప్రత్యేకత. దొంగిలించిన బంగారంలో కొంత వదిలి వెళ్ళటం ఎవరికి అనుమానం రాకుండా చేయడం ఇతని ఎంచుకున్న మార్గం. అదేవిధంగా కంకిపాడు లోని కోలవెన్ను వారు వీధిలో కంకిపాడు శివశంకరరావు డ్యూటీ నిమిత్తం బయటకు వెళ్ళగా అతని భార్య జయలక్ష్మి గుడికి వెళుతూ ఇంటికి తాళం వేసి పిల్లలు వస్తారని ఇంటి తాళం పక్కన కిటికీలో పెట్టగా తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి ఎదురుగా 20 సుమారు 25 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి నల్ల ప్యాంటు తెల్లచొక్కా ధరించి ఇంటి లోపల నుంచి వస్తున్న వ్యక్తిని గమనించి విచారించగా సరైన సరైన సమాధానం చెప్పకుండా పారిపోయినట్లు లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంచి బీరువాలోని నల్లపూసల గొలుసు రెండు రెండు కాసులు జత చెవి దిద్దులు ఒక కాసు రెండు ఉంగరాలు ఒక కాసు నగదు పోయినట్లు గుర్తించి కంకిపాడు పోలీసులను ఆశ్రయించారు. ఈ చోరీ కేసు విచారణ చేపట్టిన పోలీసులు జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ సిహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో కంకిపాడు సిఐ మురళీకృష్ణ నేతృత్వంలో కంకిపాడు ఎస్ఐ సందీప్ సిబ్బందితో కలిసి టీంగా ఏర్పడి టెక్నికల్ నాన్ టెక్నికల్ అంశాలను ఆధారంగా చేసుకుని ఆదివారం ఉదయం ఏడు గంటలకు కంకిపాడు మండలం కంకిపాడు పునాదిపాడులోని ఫ్లై ఓవర్ దగ్గరకు వెళ్లి సర్వీస్ రోడ్డు దగ్గర సుమారు 20, 25 సంవత్సరాల మధ్య వయసుగల ఐదుగురు పోలీసు వారిని గమనించి రెండు మోటర్ సైకిల్‌పై పారిపోవడానికి ప్రయత్నించగా ఎస్ఐ సందీప్ సిబ్బంది సహకారంతో అదుపులోకి తీసుకున్నారు. విచారించగా విస్తుపోయే నిజాలు బయటకు వచ్చినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. ఉన్నారా రాంబాబు మరియు మిగిలా నలుగురు ముత్తూట్ టు మనపురం ఒంటి ఫైనాన్స్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టుపెట్టి వచ్చిన తర్వాత ధనంతో జల్సాలకు పాల్పడుతూ తిరుగుతున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. మీరు వద్ద నుంచి ఆదర్శకరించి మొత్తం కేసుచే దించినట్లు తెలిపారు. ముద్దాయి గతంలో శ్రీకాకుళం జిల్లాలో 29 విజయనగరం జిల్లాలో 14 విశాఖపట్నంలో రెండు ఎన్టీఆర్ జిల్లాలో ఏ రెండు ఏలూరు జిల్లాలో రెండు గుంటూరు జిల్లాలో ఒకటి మొత్తం 50 చోట్ల నేరాలకు పాల్పడినట్లు అంగీకరించాడు. కృష్ణాజిల్లాలో కంకిపాడులో ఒకటి గన్నవరంలో రెండు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో ఐదు భవానిపురం లో రెండు నున్నలో రెండు పడమట్లో ఒకటి మొత్తం 13 కేసులు నమోదైనట్లు తెలుసు తెలిపారు. సీజ్ చేసిన వస్తువులు నల్లపూసల గొలుసు ఒకటి గోల్డ్ రింగులు రెండు చెవిదిద్దులు ఒక జత చెవిదిద్దులు మొత్త 32 గ్రాములు ముద్దాయిల వివరాలు ఉన్నాన రాంబాబు అలియాస్ నిహాస్ పటాన్ వసీంఖాన్ కానూరు మురళి నగర్ పటాన్ నాగూర్ ఖాన్ కానూరు మురళి నగర్ షేక్ అస్లాం ఆటోనగర్ చెక్‌పోస్ట్ మల్లంపల్లి నాగ విగ్నేష్ సనత్ నగర్ కానూరు మొర పిచ్చిరెడ్డి కృష్ణలంకలను అరెస్ట్ చేసి కోర్టుకు ఆదర్శరిచినట్లు తెలిపారు.

104 సిబ్బంది నిరసన

విశాలాంధ్ర, కూచిపూడి : రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు 104 సిబ్బంది ఆదివారం పోలియో కేంద్రాల వద్ద నిరసన తెలియజేశారు. దీనిలో భాగంగానే మొవ్వ 104 వాహనం మొవ్వ మండలడ్రైవర్ బి రవీంద్ర, డీఈవో పి శివ లీల, 104 ఘంటసాల మండల డ్రైవర్ ఆకుల శ్రీనివాసరావు పెదపూడి సబ్ సెంటర్లో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కేంద్రం వద్ద తమ డిమాండ్లతో కూడిన మెమోరాండంతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ పాత వేతనాలతో పాటు సెలవులు కొనసాగించాలని, భవ్య యాజమాన్యం వేధింపులు మానాలని, ఖర్చు స్టాఫ్ ను కొనసాగించాలని, ఐదు సంవత్సరాలు సర్వీస్ నిండిన డ్రైవర్లకు స్లాబ్ వేతనం అమలు పరచాలని, డిఇఒ లకు 18500 రూపాయలుజీతాన్ని ఇవ్వాలని తదితర డిమాండ్లను తెలిపారు.

బంగారు భవిష్యత్తుకు రెండు చుక్కలు: ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర- బంటుమిల్లి :- భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించేందుకు చిన్నారులకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని చిన్నారుల తల్లిదండ్రులకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5 సంవత్సరాల లోపు పిల్లలకు బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎమ్మెల్యే పోలియో చుక్కలు వేశారు. కాగిత మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్తు తల్లిదండ్రుల చేతులలోనే ఉందని, వారికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారినుండి కాపాడుకోవాలన్నారు. ఎవరైనా పోలియో చుక్కలు ఈ ఆదివారం వేయించ లేకపోతే 22, 23 తేదీలలో సోమ, మంగళవారాల్లో కూడా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఎవరైనా సరే పోలియో చుక్కలు వేయించుకోని వారు వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చినప్పుడు తప్పకుండా పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలన్నారు. పోలియో చుక్కలు వేయించుకోకపోతే భవిష్యత్తులో పిల్లలకు ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చే అవకాశాలున్నాయని ఆయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు చండిక సూర్యతేజ, సోని నారాయణ్, పవన్‌కుమార్ కూటమినాయకులు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్యం అజరామరం

విశాలాంధ్ర, కూచిపూడి : దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతలు గాంచిన కూచిపూడి గడ్డపై పలువురి దిగ్గజాల నాట్యాన్ని తిలకించి [illegible] ఈ సంఘటనను సువర్ణాక్షరాలతో లిఖించదగినదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.జి.ఎం. మోహన్ కుమార్ అన్నారు. [illegible] నాట్య క్షేత్రాన్ని తొలిసారిగా సందర్శించటంపూర్వజన్మ సుకృతమేనని అభిప్రాయాన్ని వెల్లడించారు. కూచిపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను [illegible] తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళా పీఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు ద్వారానాట్యానికి విశేష సేవలందించిన నాట్యాచార్యుల విశేషాలను తెలుసుకున్నారు. [illegible] కూచిపూడి నాట్యారామంలో సిద్ధేంద్రయోగి మందిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బ్రాంచ్ మేనేజర్లు వీరంకి జ్యోతి (కూచిపూడి), కొంపెల్ల అవధానులు (విజయవాడ), బి శ్రీనివాసులు (మచిలీపట్నం), డిప్యూటీ మేనేజర్ జి.వెంకటేశ్వరరావు (విజయవాడ) కళా పీఠం తరఫున అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ నల్లూరు వెంకటేశ్వరరావు, లైబ్రేరియన్ సత్యనారాయణ, పసుమర్తి హరినాథ్ శాస్త్రి, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు వెంకటేశ్వర ఫణి కుమార్ శాలువాతోసత్కరించారు. ఈ సందర్భంగా నాట్య విద్యార్థు(ఎం.పి.ఎ)లను అభినందించారు.

పోలీయోచుక్కలతో ఆరోగ్యవంతమైన సమాజం : గోపు సత్యనారాయణ

విశాలాంధ్ర, మచిలీపట్నం : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ నగరంలోని లక్ష్మీటాకీస్ సెంటర్‌లో వైద్య ఆరోగ్య , సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు ఆదివారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం చిన్నారుల ఆరోగ్యంతోనే సాధ్యమని పేర్కొన్నారు. భారతదేశం ఇప్పటికే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, పొరుగు దేశాల్లో ఇంకా వైరస్ ప్రభావం ఉన్నందున మనం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలియో వైరస్ సోకితే చిన్నారుల జీవితాంతం వైకల్యం బారిన పడే ప్రమాదం ఉందని, దానిని నివారించడానికి 'రెండు చుక్కల పోలియో మందు' ఏకైక మార్గమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ భాగ్య, పీర్ రాము, గోపు వెంకటరమణ, మోపిదేవి కృష్ణ, బొమ్మిడి చిన్న ఏడుకొండలు, బొలిశెట్టి నాని, గోకర్ణ విజయ్ కుమార్, ఏఎన్ఎం, స్థానిక వైద్య అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు,టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజపరిచిన 'జయహో ఛత్రపతి శివాజీ మహారాజ్'

విశాలాంధ్ర, కూచిపూడి : సంస్కార భారతి, సి.బి.ఆర్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్&ఎడ్యుకేషన్ సంయుక్త నిర్వహణలో శ్రీ పింగళి వెంకయ్య రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సహకారంతో ఆదివారం మొవ్వ మండలం కోసూరు విజయశ్రీ ఆవరణలో ప్రదర్శించిన"జయహో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్"చారిత్రాత్మక నాటకం రసజ్ఞులైన ప్రేక్షకులను ఉత్తేజపరిచింది. ఈ నాటకంలో పాల్గొన్న పాత్రధారులు అలనాటి దృశ్యాలను కళ్లకు కట్టినట్లు చూపించి ప్రేక్షకులను నాలుగు శతాబ్దాలవెనకకు తీసుకువెళ్లారు.

ఈ చారిత్రాత్మక నాటకంలో శివాజీ పాత్రధారి పి సాయి శంకర్ కనబరిచిన నటన అద్భుతం. డాక్టర్ రామన్ ఫౌండేషన్ వారి సాయిబాబా నాటకమండలి(విజయవాడ) 60 మందికి పైగా కళాకారుల ప్రదర్శించిన ఈ చారిత్రాత్మక నాటకం ఒక చరిత్ర మార్గదర్శకంగా మారింది. ఆంధ్ర ప్రదేశ్ సంస్కార భారతి అధ్యక్షులు డాక్టర్ పివిఎం కృష్ణ రచించి దర్శకత్వం వహించిన ఈ చారిత్రాత్మక నాటకాన్ని సిబిఆర్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ అధినేత చలసాని బలరామయ్య (సిబిఆర్) ప్రదర్శన సహకారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి శిష్య బృందంతో కూచిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహించారు.

వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఉదయం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా శ్రీకాకుళేశ్వర స్వామి దేవస్థానం వైకుంఠ ఏకాదశి సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పాల్గొన్నారు.

నేడు సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర, కూచిపూడి : మచిలీపట్నం లేడీయాంప్తిల్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనకు మొవ్వ మండలం నుంచి వివిధ రకాల ఎగ్జిబిట్స్ పోటీలలో పాల్గొనటానికి తరలి వెళుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి1 అమ్మూభాను ప్రకాష్ వివరించారు. వీటిల్లో పెదముత్తేవి ఎస్ ఎల్ ఎస్ వి వి ఎస్ ఓరియంటల్ హై స్కూల్ విద్యార్థుల ప్రదర్శించిన అభివృద్ధి చెందుతున్న సాంకేతికాలు, ఆరోగ్యం మరియు పరిశుభ్రత, నీటి సంరక్షణ మరియు నిర్వహణ అంశాలు, మొవ్వ పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థి పి హావేలా రూపొందించిన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ప్రదర్శింపబడనున్నాయి.

ముమ్మరంగా పోలియో చుక్కలు

విశాలాంధ్ర -పమిడిముక్కల: వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలోని 38 పోలియో బూత్ లలో ముమ్మరంగా ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా వీరంకిలాకు, కవిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని పోలియో బూత్ లో మెడికల్ ఆఫీసర్ బృందాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేశారు.తాడంకి లో సర్పంచ్ జంపాని ధనలక్ష్మి పమిడిముక్కలలో సర్పంచ్ యం.సునీత పోలియో చుక్కలు వేయుట ప్రారంభించారు. వైద్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పిహెచ్ఎంలు పాల్గొన్నారు.

పోలియో మహమ్మారిని తరిమికొడదాం : సర్పంచ్ రజని

విశాలాంధ్ర-ఘంటసాల: పోలియో మహమ్మారి మళ్లీ వ్యాప్తి చెందకుండా శ్రద్ధ వహించాలని మండల పరిధిలోని ఘంటసాల పాలెం గ్రామ సర్పంచ్ భోగ రజని పిలుపునిచ్చారు. ఆదివారం ఘంటసాల పాలెంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ పొరుగు దేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రయాణికుల ద్వారా ఈ వ్యాధి మళ్లీ ప్రబలకుండా పల్స్ పోలియో చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రథం పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-మోపిదేవి: మోపిదేవిలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నూతన టేకురథం దాత అట్లూరి నారాయణరావు సహకారంతో ఆదివారం ఉదయం 8 గంటలకు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పూజాకార్యక్రమాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ &ఆలయ కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, మండలి వెంకట్రామ్ (రాజా) అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, సహధూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యేశ్వర శర్మ విరూప్ కుమార్ శర్మ, భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు చుక్కలు భవితకు దిక్కులు

విశాలాంధ్ర, ఉయ్యూరు : పోలియో రహిత భారతదేశాన్ని నెలకొల్పేందుకు నిర్వహిస్తున్న పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిల్లలకి ఇచ్చే రెండు పోలియో చుక్కలు వారి భవితకు దిక్కులుగా మారుతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి ఎస్ వి శేషగిరి రావు అన్నారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా కడవకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఎంపీడీవో శేషగిరిరావు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలు బాలల భవిష్యత్తు రెక్కలని తెలిపారు. అప్పుడే పుట్టిన పసిపిల్లల నుండి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సోమవారం నుండి ఈనెల 23 వరకు గ్రామంలో జల్లెడ పట్టి పిల్లలకు ఇంటి వద్ద పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తారని ఎంపీడీవో చెప్పారు.

పోలియోని తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది : కమిషనర్

విశాలాంధ్ర - గుడివాడ : సమాజంలో పోలియో శాశ్వత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ పిలుపునిచ్చారు. గుడివాడ పట్టణ స్థానిక కళాశాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కేంద్రాన్ని కమిషనర్ మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషితో దేశంలో పోలియోను దాదాపు నిర్మూలించడం జరిగిందన్నారు. పోలియోపై ప్రజలలో అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలన్నారు. పట్టణ పరిధిలోని 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండు చుక్కలు జీవితాన్ని మారుస్తాయి : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో నివారణ చుక్కల మందు వేయించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తల్లిదండ్రులకు సూచించారు. ఆదివారం ఉదయం గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో నివారణ చుక్కల మందు వేసి నియోజకవర్గంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సంస్థల సహకారంతో మన దేశం నుంచి పోలియో మహమ్మారిని ఇప్పటికే తరిమి కొట్టామని, అయినప్పటికీ అక్కడక్కడ ఒకటి అర కేసులు నమోదవుతుండడంతో ముందు జాగ్రత్తగా ప్రభుత్వం ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముస్తాబాద్ పీహెచ్సీ పరిధిలో 4844 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం 29 బూత్ లతో పాటు నాలుగు ట్రాన్సిట్లు, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆదివారం బూత్ లలో చుక్కల మందు వేసి సోమ, మంగళవారాల్లో ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. ఆధునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేసి రాబోయే సంవత్సర కాలంలో ఈ వైద్యశాలను కార్పొరేట్ స్థాయి వైద్యశాలగా తీర్చిదిద్దుతామని, పేదలతో పాటు ఉన్నత వర్గాల ప్రజలు ఇక్కడ వైద్య చికిత్స పొందేలా అభివృద్ధి చేస్తామని రోగులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తులసి మోహన్, కొమ్మూరాల సుధీర్, పడమట రంగారావు, బోడపాటి రవి, దేవినేని సులోచన, జాస్తి శ్రీధర్, కాసర్నేని రంగబాబు, గొంది శివ కోటేశ్వరావు, అన్నే హరికృష్ణ, డాక్టర్ సృజన, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

26న సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం

జయప్రదం చేయండి : జి కోటేశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర -విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భేగా చేపట్టనున్న ఈ నెల 26వ తేదీన వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని నగర కార్యదర్శి జి కోటేశ్వర రావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం 50 వ డివిజన్ పార్టీ సభ్యులు సమావేశం గొల్లపాలెం గట్టు వద్ద జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీ కోటేశ్వరావు మాట్లాడుతూ నగరంలోని జింఖానా గ్రౌండ్స్ నుండి లెనిన్ సెంటర్ వరకు ప్రదర్శన అనంతరం లెనిన్ పార్కులో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు. కార్యక్రమానికి నాయకులు పిట్టా అప్పారావు అధ్యక్షత వహించగా డివిజన్ కార్యదర్శి మోక దుర్గారావు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

-రెండు చిన్న చుక్కలతో ఆరోగ్య భవిత

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర -విజయవాడ: రెండు చిన్న పోలియో చుక్కలు ఆరోగ్యకరమైన భవితకు బాటలు వేస్తాయని.. సుసంపన్న, ఆరోగ్య, ఆనందకర ఆంధ్రా లక్ష్యాల సాదనకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదివారం నగరంలోని చుండూరు వెంకటరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల వద్ద పోలియో బూత్‌ను సందర్శించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. రోటరీ నగర్, హెచ్ బీ కాలనీ తదితర ప్రాంతాల్లో కూడా పర్యటించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఆరోగ్య ఆంధ్ర సాకారానికి సమష్టి కృషి జరుగుతోందని.. పోలియోను అంతమొందించినప్పటికీ అప్రమత్తంగా ఉంటూ అయిదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా తప్పకుండా చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయించాలని తెలిపారు. ఈ నెల 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా కూడా మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతోందన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్, ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు తదితర చోట్ల కూడా పాయింట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతోపాటు డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఐవో డా.శరత్‌బాబు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి కూడా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

సీపీఐ సీనియర్ నాయకుడు థామస్ మృతి

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ సీనియర్ నాయకుడు థామస్ (65) మృతి చెందారు. విజయవాడలోని గొల్లపూడి ఆయన నివాసం వద్ద ఉంచిన మృతదేహాన్ని శనివారం పార్టీ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నార్ల మాట్లాడుతూ పార్టీ గొల్లపూడి గ్రామ కార్యదర్శిగా సుదీర్ఘకాలంగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని కంకిపాడు, పెనమ లూరు, విజయవాడ రూరల్ ప్రాంతాలకు కార్యదర్శిగా ఉంటూ పార్టీ బలోపేతానికి పలు పోరాటాలు చేశారని, థామస్ లేనిలోటు పార్టీకి తీరనిదని పేర్కొన్నారు. శ్రద్ధాంజలి ఘటించినవారిలో పార్టీ నాయకులు పి వెంకటేశ్వరరావు, జనసేవాదల్ కమాండర్ దేవరాజు, ప్రజానాట్య మండలి నాయకులు ఆర్ పిచ్చియ్య ఉన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర -విజయవాడ: ఈ నెల 22వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్‌ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను మీ కోసం వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని బృందావన్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో మరమ్మతులు కారణంగా ఈ నెల 22వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుండి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ కార్యనిర్వహణ అధికారి రవీంద్రబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పకీర్ గూడెం కాలువ గట్టు ఏరియా, బృందావన కాలనీ, ఏ కన్వెన్షన్ రోడ్డు, సింధు భవనం రోడ్డు, సిరీస్ రాజ్ రోడ్డు, ఎఫ్ ట్రానిక్ రోడ్డు, పకీర్ గూడెం రోడ్డు తదితర ప్రాంతాల్లోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

రాని వారికి ఇంటికే వచ్చి పోలియో చుక్కలు వేస్తారు : మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నిండు జీవితానికి రెండు చుక్కలు తప్పనిసరని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 46వ డివిజన్ కేఎల్ రావు నగర్‌లో ఆదివారం నిర్వహించిన చిన్నారులకు పోలియో చిక్కల కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలియో వ్యాధి శాశ్వతంగా నిర్మూలించేందుకు 5 సంవత్సరాలులోపు పిల్లల తల్లితండ్రులందరూ తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఒకవేళ ఆదివారం పోలియో చుక్కలను వేయించ లేకపోతే సోమ, మంగళవారాల్లో ప్రతి ఇంటికి వచ్చి ఏఎన్ఎంలు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని, అందుకు ప్రతి ఒక్కరూ వారికి సహకరించి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.

డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ఆధ్వర్యంలో..

విజయవాడ తూర్పు నియోజకవర్గం 15 డివిజన్ రామలింగేశ్వర నగర్ పడవల రేవు సెంటర్ 68వ సచివాలయం, 69వ సచివాలయం పరిధిలో సాయిబాల స్కూల్, 70వ సచివాలయం పరిధిలో పవన్ వీర అపార్ట్మెంట్, 71 సచివాలయం పరిధిలో మాస్టర్ మైండ్ స్కూల్, 72వ సచివాలయం వీఎమ్‌ఆర్ రోడ్డు, గాయత్రి రోడ్డు, సెంటర్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాల్లో నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సం.లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారతదేశంగా ఉంచాలని, అంగవైకల్యం నుండి చిన్నారులను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, శివపార్వతి, సచివాలయం ఏఎన్ఎమ్స్, ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

100 ఏళ్ల ప్రస్థానంలో అమరులైన పోరాట యోధులే స్ఫూర్తి ప్రధాతలు

సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానంలో ఎందరో త్యాగాలు మహానుభావులు చేసిన త్యాగాలు ఇమిడి ఉన్నాయని సీపీఐ జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. సీపీఐ నగర సమితి సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ గునుపూడి సింహాచలం ఇటీవల మరణించగా ఆయన సంతాప సభ స్థానిక 38 వ డివిజన్ కార్యదర్శి కంచర్ల నాగేశ్వరరావు అధ్యక్షత ఆదివారం నిర్వహించారు. ఈ సంతాప సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్టీ జిల్లా, నగర కార్యదర్శులు శంకర్, కోటేశ్వరరావులు తొలుత సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.

ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ విజయవాడ నగరం ముఖ్యంగా గట్టు వెనుక ప్రాంతంలో సీపీఐ పార్టీ పటిష్టతకు సింహాచలం చేసిన సేవలను కొనియాడారు. ఆనాడు సంఘవిద్రోహ శక్తుల ఆగడాలు పెరిగిన సందర్భంలో నగర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తమ్మిన పోతరాజు స్ఫూర్తితో అడిమాని బ్రహ్మయ్య నాయకత్వంలో యువజన సమాఖ్య లో చేరి అనేక యువజన,ప్రజా పోరాటాలలో ఎంతో చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. తదనంతరం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసి గట్టు వెనుక ప్రాంతంలో వారికి సుస్థిర స్థానం కల్పించడంలో ఆయన పాత్ర మరువలేనిది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగర కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన సింహాచలం పార్టీ ఈ వంద సంవత్సరాల వేడుకల వేళ మన మధ్య లేకపోవడం నగర పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి తుదివరకు పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేసిన మహానువవుడని, ప్రతి కార్యకర్త నేడు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సింహాచలం వంటి నాయకులను స్ఫూర్తిగా తీసుకొని బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించి పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆర్.పిచ్చయ్య, ఎస్. కె.నబీర్, దోనేపూడి సూరిబాబు, శర్మ తదితరులు విప్లవ గీతాల ద్వారా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గ భవాని సింహాచలం తనకున్న అనుబంధని,ప్రజా ఉద్యమాలలో వారి ప్రయాణాన్ని తలచుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు,నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప,పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య స్థానిక డివిజన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు,

సీపీఐ శతాబ్ది సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర, విస్సన్నపేట : సీపీఐ ఏర్పడి వంద సంవత్సరాలు గడచిన సందర్భంగా తిరువూరులో ఈనెల 22న నిర్వహించనున్న శతాబ్ది సభను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు అధ్యక్షతన విస్సన్నపేటలో జరిగిన ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. వంద సంవత్సరాల్లో సిపిఐ చేసిన పోరాటాలు, సాధించిన హక్కులను ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా చిలుకూరి వెంకటేశ్వరరావు, మేకల డేవిడ్, ముచ్చింతల వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. ఈ ప్రచారం స్థానికంగా పలు ప్రాంతాల్లో కొనసాగించారు.

పిళ్ళా నూకమ్మకు నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తెలుగుదేశం నాయకులు, ప్రముఖ న్యాయవాది పిళ్ళా శ్రీనివాసరావు (పి.సి) మాత ృమూర్తి పిళ్ళానూకమ్మ సంస్మరణ కార్యక్రమం ఆదివారం భవానీపురంలోని కొండవీడు అకాడమీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నగర కార్యదర్శి జీ.కోటేశ్వరావు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస రావు, వైసిపి రాష్ట్ర నాయకులు పోతిన వెంకట మహేష్, ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్, చెన్నుపాటి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, యలకల చలపతిరావు,మరుపిళ్ళ రాజేష్, కూటమి నాయకులు మైలవరపు దుర్గారావు, అత్తులూరి పెద్దబాబు, బీసీ సంఘం నాయకులు కనిశెట్టి లక్ష్మణరావు తదితరులు పిళ్లా నూకమ్మకు ఘనంగా నివాళు లు అర్పించారు. అలాగే మాత ృమూర్తిని కోల్పోయి దుఃఖంలో ఉన్న పిళ్ళా శ్రీనివాసరావును వారు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఇంకా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-జి కొండూరు : ఎన్టీఆర్ జిల్లా జి కొండూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో సెమీ క్రిస్మస్ వేడుకలను అధికారులు ,సిబ్బంది కలసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భేగా విద్యుత్ శాఖ కొనుగోలు విభాగం ఎస్.ఇ వసంతరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టుక ప్రపంచ మానవాళికి శుభసూచకమని ఆయన కరుణామయుడని ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తును బోధనలను అనుసరించి సమాజానికి నికి సేవ చేయాలని ఆయన పేర్కొన్నారు.విజయవాడ రూరల్ డివిజన్ డి ఈ కిషోర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారుల కు, సిబ్బంది కి ఎల్లవేళలా ప్రభువైన ఏసుక్రీస్తు నిరంతరం రక్షణగా నిలుస్తున్నాడని విధి నిర్వహణలో ఆయన సిబ్బందికి తోడుగా ఉంటూన్నారని రవి కిషోర్ పేర్కొన్నారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం , నందిగామ ఏడీఈలు సుధాకర్, స్టాలిన్ జి కొండూరు మైలవరం ఏఈలు ఆదం షరీఫ్ ,మోహన్ రావు యూనియన్ నాయకులు ఏ . జార్జి ముల్లర్ తదితరులు పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో పల్స్ పోలియో

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : తూర్పు నియోజకవర్గం 19 డివిజన్లోని మల్లు అనంతరామయ్య, అమరజీవి మదర్ తెరిసా ఎలిమెంటరీ స్కూల్లో స్థానిక కార్పొరేటర్ ఎం.డి రిహానా నహీద్ ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు చేసే కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలీయో చుక్కలు వేయించి పోలియోను తరిమికొట్టాలని, పోలీయో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 19 డివిజన్ పకీరుగూడెం జెండా చెట్టు వద్ద జరిగిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు, తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దేవినేని అవినాష్ కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు అలీమ్, బుర్రి పావని, సలీం, విజయ ప్రతాప్, సుభాని, ఏసుబాబు పోతురాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బెజవాడలో డ్రగ్స్ కలకలం !

ఓ హోటల్లో ఎండీఎంఏ డ్రగ్స్‌తో ముగ్గురు పోలీసుల నుంచి పారిపోయిన ఒకరు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): బెజవాడలో మరోసారి ఎండీఎంఏ (మిథలీన్ డైక్సీ మెటామ్‌ఫెటామిన్) డ్రగ్స్ కలకలం సృష్టించాయి. నగరంలో చాపకింద నీరులా మత్తు మందు వాడకం విస్తరిస్తోంది. గతంలో పలు సార్లు ఎండీఎంఏ డ్రగ్స్ దొరికింది. ముఖ్యంగా యువత దీనిని వినియోగిస్తూ పెడదోవ పడుతోంది. కొంత మంది యువకులు ముఠాగా ఏర్పడి పలు ప్రదేశాల నుంచి ఈ ఎండీఎంఏ డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. రవాణాపై పోలీసుల నిఘా లేదు. ముందస్తు సమాచారం ఉంటేనే దాడి చేసి పట్టుకుంటున్నారు. మిగిలిన సందర్భంల్లో గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతోంది. తాజాగా విజయవాడలోని ఓ హోటల్‌లో డ్రగ్స్‌తో కలిగిన ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ముగ్గురు యువకులు నగరానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి సుమారు 15గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరుకు చెందిన మరో యువకుడు కారుతో పారిపోయాడు. ఈఘటన పై విజయవాడ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

వయస్సు 70, చెక్కు చెదరని స్నేహం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్రీ తేలప్రోలు రాజా హైస్కూల్‌కు చెందిన 1966-71 సంవత్సరం విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను నెమరవేస్తూ పాత మిత్రలందరూ ఆదివారం భవానీపురంలోని పున్నమి హోటల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులను సత్కరించడంలో భాగంగా విద్యాధరపురంలో బెజవాడ రాజారావు హైస్కూల్ వ్యవస్థాపకులు బెజవాడ రాజారావును పూర్వ విద్యార్థులు శాలువా, పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు. ఈ బ్యాచ్‌కు చెందిన వారు ఉన్నత పదవులను అలంకరించడం గర్వించదగ్గ విషయమని బెజవాడ రాజారావు తెలియజేశారు. మరో ఉపాధ్యాయులు, యం.వెంకట పేరయ్యను సత్కరించారు. సన్మానించిన వారిలో పోలమరశెట్టి రమణారావు రిటైర్డ్ (రాజ్‌భవన్), బుర్రా దత్తాత్రేయ శాస్త్రి,(రిటైర్డ్ జనరల్ మేనేజర్); సింగరేణి కాలరీస్, వెంకటేశ్వరరావు (రిటైర్డ్ ఎస్‌బీఐ), మాణిక్యాలరావు, భాస్కర్, పోతరాజు రమణారావు(రిటైర్డ్ ఏజీఎం బ్యాంక్ ఆఫ్ బరోడా), గోపాలకృష్ణ, (సీబీఐ రిటైర్డ్ మేనేజర్), బాయన రాములు, ఆర్‌వీ. రమణారావు(వీఆర్ సిదార్ధ ల్యాబ్ అసిస్టెంట్). వాసుదేవరావు, దుర్గాప్రసాద్ వ్యాపార ప్రముఖులు ఉన్నారు.

500 మందికి చీరల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం కృష్ణలంక 22వ డివిజన్‌లో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఈ సందర్భంగా డివిజన్‌లోని మలేరియా హాస్పిటల్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహంకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక కార్పొరేటర్, వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ తాటిపర్తి కొండారెడ్డి ఆధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 500 మంది పేద మహిళలకు చీరలు పంపిణీచేశారు. అనంతరం కెక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు కే.వంశీరెడ్డి అవినాష్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు అవినాష్ వైసీపీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఈ జోగారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, దర్గా ఖాళీ, ఫజిరుద్దీన్, యర్రాోతు నారాయణ, సురేష్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు, వైఎస్‌ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల పేరుతో దోపిడీకి యత్నం

విశాలాంధ్ర, విస్సన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పెద్దఎత్తున దోపిడీకి తెరలేపుతోందని వైసీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విస్సన్నపేటలో జరిగిన జగన్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులు, కళాశాలలను, అందుకు అవసరమైన స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, నిర్వహణకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తామంటూ హాస్యాస్పదంగా వ్యవహరిస్తోందన్నారు. పేదలకు వైద్యవిద్య, ఆరోగ్య అవసరాలను దూరం చేసే కుట్ర సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ సెంటర్ నుంచి వైఎస్ విగ్రహం వరకు ప్రదర్శన చేసి, అక్కడ నివాళులర్పించిన అనంతరం గాంధీబొమ్మ సెంటర్‌కు చేరుకుని వేడుకలు నిర్వహించారు. మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, నెక్కలపు కుటుంబరావు, ఎంపీపీ గద్దల మల్లయ్య, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, జిల్లా నాయకులు సిరసాని ప్రకాష్, ముంగా జయరాజు, పల్లిపాం లక్ష్మయ్య, నాయకులు అనసాని లాలయ్య, రెడ్డి శ్రీనివాసరావు, మందపాటి సత్యనారాయణరెడ్డి, రామవరపు దుర్గారావు, అబ్బినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా పల్స్‌పోలియో

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం పెద్దఎత్తున నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య, ఉపకేంద్రాలతోపాటు, ఆర్టీసీ బస్టాండ్, పలు ప్రధాన కూడళ్లలో శిబిరాలు ఏర్పాటు చేసి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని తిరువూరు ఆర్డీవో డా.కె.మాధురి పరిశీలించి, చుక్కల మందు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.కె.శ్రీనివాసరావు, తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, తిరువూరు ఏఎంసీ వైస్‌చైర్మన్ కె.వి.నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, నాయకులు అనుమోలు శివబాజి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర-ఎ.కొండూరు : మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ కే.లక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్లు డా.వేముల స్వాతి, డా.దివ్యలు సంయుక్తంగా ప్రారంభించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో 36 బూత్‌ల ద్వారా, ఒక మొబైల్ టీమ్ సహకారంతో పోలియో చుక్కల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల 2,997 మంది చిన్నారులకు పోలియో చుక్కలు విజయవంతంగా వేశారు అని అధికారులు తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని, చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో సేవలందించారు. అలాగే వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పోలియో చుక్కలు పిల్లల భవిష్యత్తుకు ఇచ్చే భద్రత

విశాలాంధ్ర-తిరువూరు: పల్స్ పోలియో ఒక కార్యక్రమం మాత్రమే కాదు పిల్లల భవిష్యత్తుకు ఇచ్చే భద్రత అని, ఆరోగ్యమైన పిల్లలే దేశ అభివృద్ధికి పునాది అని వైద్యులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం తిరువూరు మండలం, పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం లక్ష్యం ఒక్క చిన్నారి కూడా వికలాంగతకు గురి కాకుండా ఆరోగ్యంగా ఎదగాలన్నదే లక్ష్యం అని తెలిపారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటం ద్వారా దేశ అభివృద్ధిని వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం అసలైన ఉద్దేశమని వివరించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఈ జాతీయ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం తో పాటు వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొని పోలియో చుక్కల పంపిణీని విజయవంతంగా నిర్వహించారు.

మంచి ప్రవర్తనతోనే షీట్లు తొలగింపు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.రాజు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టంగా సూచించారు. మంచి ప్రవర్తనతో పాటు మంచి చరిత్ర కలిగి ఉన్న వారికి రౌడీ షీట్లు తొలగించబడతాయని తెలియజేస్తూ, సమాజంలో బాధ్యతాయుతంగా మెలగాలని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే చట్టాన్ని అతిక్రమించి ఏవైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు ప్రతి సమస్య పరిష్కారానికి ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతివారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో కూడా నిర్వహిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయాల్లో సంప్రదించవచ్చని, ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తుళ్లూరు: విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం తుళ్లూరులో మేరీ మాత సిబిఎస్ఈ హైస్కూల్ 35వ వార్షి కోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సాంకేతిక పరిజ్ఞానంతో చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభను కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలల్లో క్విజ్, ఆటలు, పాటలు, డ్యాన్స్, డ్రాయింగ్ తదితర పోటీలు విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. కరెస్పాండెంట్ రెవ ఆల్ఫాన్స, రెవ మోలీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం : జవ్వాది

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్రాన్ని పూర్తిగా పోలియో రహితంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ తెలిపారు. ఆదివారం మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) నందు నిర్వహించిన పోలియో చుక్కలు కార్యక్రమాన్ని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జవ్వాది మాట్లాడుతూ, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధి నుంచి చిన్నారులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, రాష్ట్రాన్ని పూర్తిగా పోలియో రహితంగా మార్చేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, బొర్రా శ్రీకాంత్. వైద్యాధికారులు, నర్సులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తాడికొండ: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వజ్ర బాబు మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని ప్రశ్నించే వారిపై దాడులకు తెగ పడుతూ తప్పుడు కేసులు బనయిస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు పోతిన రమేష్, పార్టీ మండల అధ్యక్షులు వంగ పోలా రెడ్డి, ముప్పాళ్ళ మనోహర్ పరుచూరి సాయి ,బాకీ వెంకటస్వామి, షేక్ మీర్జావలి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెదకాకాని: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెదకాకాని మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ కేకును పొన్నూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ అంబటి మురళీకృష్ణ కటింగ్ చేశారు. అనంతరం వెనిగండ్లలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం బదిరిల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను అంబటి మురళి కృష్ణ ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, జిల్లా బీసీ సెల్ నాయకులు తాడిపోయిన వేణు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ప్రకాష్ బాబు, ఉయ్యూరు సతీష్ రెడ్డి మండలంలోని పలువురు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మణ చక్రవర్తికి స్మారక పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తమ తండ్రి సీహెచ్.లక్ష్మీనారాయణ స్మారక పురస్కారం ఈ ఏడాది తెలంగాణ విశ్వ విద్యాలయం ఆచార్యులు ప్రముఖ రచయిత, విమర్శకులు డాక్టర్ సీహెచ్ లక్ష్మణ చక్రవర్తి ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై అందజేయనున్నట్లు ప్రముఖ రచయిత్రి, సాహితీ విమర్శకులు ప్రొఫెసర్ సీహెచ్ సుశీలమ్మ పేర్కొన్నారు. గతంలో డాక్టర్ కడియాల రామ్మోహనరాయ్, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ కెపి అశోక్ కుమార్, డాక్టర్ పాపినేని శివశంకర్, కెఎస్ చలంలకు పురస్కారాలు అందజేశామని, ఈ ఏడాది సీహెచ్.లక్ష్మణ చక్రవర్తికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మద్రాస్ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ఆచార్య విస్తాలి శంకరరావు, ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్. ద్వారకా తిరుమలరావు పాల్గొంటారని స్పష్టంచేశారు.

రెండు చుక్కలు.. జీవితాంతం రక్షణ: రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రెండు పోలియో చుక్కలు మీ పిల్లల జీవితానికి రక్షణ అని ప్రముఖ గైనకాలజిస్ట్, అహల్యా ట్రస్ట్ డైరెక్టర్, టీడీపీ మహిళా నాయకురాలు డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. గుంటూరు నగరంలోని జలగం రామారావు ఎంఎంసీపీ స్కూల్, గొలుసు నాంచారమ్మ కొండయ్య ఎంఎంసీపీ స్కూల్స్‌లో పోలియో చుక్కలు కార్యక్రమం ఆదివారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రాజకుమారి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని పేర్కొన్నారు. పిల్లలకు జలుబు, జ్వరం లేదా స్వల్ప అస్వస్థత ఉన్నప్పటికీ పోలియో చుక్కలు వేయించవచ్చని, దీని వల్ల తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకావద్దని అన్నారు. పోలియో రహిత భారతదేశాన్ని కొనసాగించడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుండెమెడలో పల్స్ పోలియో

విశాలాంధ్ర-తాడేపల్లి: గుండెమెడలో స్థానిక పంచాయతీ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 సంవత్సరముల నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిగురుపాటి సుబ్బారావు, గుండిమెడ రమేష్ బాబు, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

కేఎల్ రావు కాలనీలో : ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి కె ఎల్ రావు కాలనీలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్, 19వ వార్డు అధ్యక్షులు దినేష్ చక్రవర్తి, 19 వ వార్డు ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వర్లు, కాంతారావు, ప్రశాంతు, ప్రసాద్, నూతక్కి సురేష్ టిడిపి 19వ వార్డు చల్లా రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతే సీపీఐ లక్ష్యం

విశాలాంధ్ర-పెదకాకాని: పీడిత తాడిత ప్రజల కోసం, కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడటమే సీపీఐ లక్ష్యమని ఆ పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. సీపీఐ శతజయంతి ఉత్సవాల ముగింపు వారోత్సవాలలో భాగంగా ఆదివారం వెనిగండ్లలో సీపీఐ జెండాను మాల్యాద్రి ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. మాల్యాద్రి మాట్లాడుతూ ఈ నెల 26నాటికి వందేళ్లు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి సీపీఐ అడుగు పెడుతుందన్నారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొని స్వాతంత్ర్యం సిద్ధించేంత వరకు పోరాటం కొనసాగించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా ఏఐటీయూసీ కార్మిక సంఘాన్ని స్థాపించి కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి స్వతంత్ర పోరాటంలో కార్మికులను మమేకం చేసి స్వాతంత్ర పోరాటం సిద్ధించేంతవరకు పోరాడి 44 కార్మిక చట్టాలను తెచ్చిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. భూ పోరాటాలు కొనసాగించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టి, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచి పెట్టిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కార్మికులు దశాబ్దాల కాలం పాటు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్స్‌గా మార్చి సమ్మె చేసే హక్కును రద్దు చేసి 300 మందికి తక్కువ కార్మికులు ఉంటే సంఘాన్ని పెట్టుకునే హక్కు లేని విధమైన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తెచ్చిందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు. రైల్వే, బిఎస్ఎన్ టఎల్, విమాన యానంలతో పాటు 33 మంది యువజన విద్యార్థుల బలిదానాలతో సాధిం

జెండావిష్కరణలో కోట మల్యాద్రి

చుకున్న ఉక్కు పరిశ్రమల సైతం ప్రైవేటీకరణ చేయాలని కేంద్రం చూడటం దుర్మార్గమన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టానికి పేరు మార్చి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఆర్ఎంజీ పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. పేదల ఉపాధిని దెబ్బతీయడానికి, వ్యవసాయ కార్మి కులకు ఉపాధి లేకుండా చేయడానికి కేంద్ర ప్రభు త్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరకంగా సోమవారం గుంటూరులోని గాంధీ విగ్రహం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, వెనిగండ్ల గ్రామ సిపిఐ కార్యదర్శి షేక్ బాసిదు, పెదకాకాని గ్రామ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు, నంబూరు సిపిఐ కార్యదర్శి కూసం నాగిరెడ్డి, రామిశెట్టి శ్రీనివాసరావు, మోజెస్ బాబు, బొడ్డంటి రమణకుమార్, బుడే కోట్లు మస్తాన్, సుబ్బారావు, కోటయ్య పాల్గొన్నారు.

మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 ప్రారంభం

విశాలాంధ్ర- మంగళగిరి: మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్ట ణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో నిర్వ హిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమైంది. నారా బ్రాహ్మణి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, సినీ హీరో సిద్ధార్థ్ నిఖిల్ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. 128 జట్లతో జరుగుతున్న ఈ టోర్నమెంట్ జనవరి 21 వరకు కొనసాగనుంది. విశాలమైన మైదానంలో ప్రేక్షకులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, కూటమి నాయకులు, నిర్వాహకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ఇస్త్రీ వృత్తిదారులకు రోటరీ సాయం

విశాలాంధ్ర-మంగళగిరి: రోటరీ డిస్ట్రిక్ట్-3150 గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ అధికారిక పర్యటనలో భాగంగా, మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద ఇస్త్రీ వృత్తిదారులకు ఉచితంగా ఎల్‌పీజీ ఆధారిత ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఆదివారం గణపతి నగర్‌లోని వీజే జూనియర్ కాలేజీ ఆవరణలో గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల వినియోగంతో ఇస్త్రీ వృత్తి చేసుకునే వారికి నెలకు సుమారు రూ.2,000 వరకు ఇంధన వ్యయం ఆదా అవుతుందని తెలిపారు. బొగ్గు వినియోగం తగ్గడంతో బట్టలపై మసి అంటకుండా నాణ్యమైన సేవలు అందించగలుగుతారని, తద్వారా వారి వృత్తి నాణ్యత పెరిగి ఆదాయం మెరుగయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ జిల్లా గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్, అసిస్టెంట్ గవర్నర్ పూర్ణచందు పాల్గొన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రేగడ రాజశేఖర్ మాట్లాడుతూ 20 మంది పేద ఇస్త్రీ వృత్తిదారుల కుటుంబాలకు సుమారు రూ.2 లక్షల వ్యయంతో పర్యావరణ హితమైన ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పరేపల్లి నిరంజన్ గుప్తా, సేవా ప్రాజెక్ట్ డైరెక్టర్ చనుమొలు గోపాల్, ఛార్టర్డ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాస్, అందే మురళి, కాపురోతు సుందరయ్యతో పాటు ఇతర రోటరీ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వెంకటనారాయణకు గ్రంథాళ్వార్ సాహిత్య పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈశ్వర వరప్రసాద పరిషత్తు ఆధ్వర్యంలో జిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రముఖ వచన కవిత్వ రచయిత గూండ్ల వెంకట నారాయణకు గ్రంథాళ్వార్ లంకా సూర్యనారాయణ సాహితీ పురస్కారం పదివేల రూపాయలు నగదు స్థానిక బ్రాడీపేట కొరటాల రాఘవయ్య భవన్‌లో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి, కళారత్న, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకటనారాయణ వ్రాసిన ద్రవిడ మహాసముద్రం కవితా సంపుటాలు దళిత వాదానికి, అస్తిత్వ వాదాన్ని ప్రతిబింబించేలా ఉన్నదన్నారు. ప్రతి విషయాన్ని కవితాత్మకంగా చెప్పటంలో సూటిగా స్పష్టంగా గుండె లోతుల్ని స్పృశించేలా ద్రవిడ మహాసముద్రం రచనలు సాగాయన్నారు. ఒక మంత్రాలతో కవిత్వం పుట్టదని మనసు మదిస్తేనే కవిత్వం గుండె లోతుల్లో నుంచి దావాజ్ఞిల ఉబుక్కుతుందని తెలియజేశారు. ఈశ్వర వరప్రసాద పరిషత్తు కోఆర్డినేటర్ మోదుగుల రవికృష్ణ మాట్లాడుతూ ఈశ్వర వరప్రసాద పరిషత్తు ద్వారా సాహిత్య, కళా రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి గౌరవిస్తున్నట్లు తెలియజేశారు. పురస్కారం అందుకున్న గూండ్ల వెంకటనారాయణ మాట్లాడుతూ పుస్తకానికి భక్తుడైన లంక సూర్యనారాయణ సాహితీ పురస్కారం అందుకోవటం పూర్వజన్మ సుక ృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. సభకు గుంటూరు జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు కేజే రమేష్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ఎం సుభాని, నానా, శ్రీ వశిష్ట, కందిమళ్ల శివప్రసాద్, పలువురు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం: లింగరాజు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పోలియో రహిత సమాజమే మనందరి లక్ష్యమని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ) పల్లపాటి లింగరాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో మొబైల్ టీం వాహనం ద్వారా నుదురుపాడు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పోలియో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు. సీహెచ్ఓ పల్లపాటి లింగరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రతి చిన్నారి ఆరోగ్యకరమైన భవిష్యత్‌కి పోలియో చుక్కలు పూలబాటలు అని అన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎన్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా పల్స్ పోలియో

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండలంలో పల్స్ పోలియో విజయవంతమైంది. స్థానికంగా జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య తో పాటు డి.నాగరాజు, నూతి శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్షిత తాగు నీరు అందించేందుకు కృషి: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగర ప్రజలకు శుభ్రమైన, రక్షిత తాగు నీటిని సమగ్రంగా అందించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తున్నామని కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం అంకమ్మ నగర్‌లో రూ.4.50 కోట్ల ఖర్చుతో 16 వందల కిలో లీటర్ల సామర్థ్యం, ఉద్యోగనగర్‌లో రూ.4.50 కోట్లతో 1590 కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన ఈ.ఎల్.ఎస్.ఆర్ (ఎక్జిస్టింగ్ ఎలివేటేడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్)ల నిర్మాణానికి మంత్రి పెమ్మసాని, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గళ్ళా మాధవి, ఎ.పి.ఐ.డి.సి చైర్మన్ డేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోవు 50 నుండి 100 ఏళ్ల వరకు నగరంలో తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళికతో రిజర్వాయర్ల నిర్మాణం, కృష్ణా నది దగ్గర నూతన మోటార్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి నాయకులు ఎన్నికలకు ముందు గుంటూరు నగ రంలో తాగు నీటిని సమస్యను శాశ్వతంగా పరిష్క రిస్తామన్న హామీ మేరకు పలు ప్రాంతాల్లో పర్యటించి, 30 ఏళ్ల క్రితం నిర్మించిన రిజర్వాయర్లు తగిన సామర్థ్యంతో పని చేయడంలేదని గుర్తించామన్నారు. రూ.35 కోట్ల అంచనా లతో 7 ప్రాంతాలలో రిజర్వాయర్ల నిర్మాణా నికి ప్రతిపాదన చేశామన్నారు. మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో నీటి కొరతనేదే రాకుండా వార్డుల వారీగా సమగ్ర కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్.ఈ సుందర్రామి రెడ్డి, ఈ.ఈ కోటేశ్వర రావు, కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధమవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి: సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తెలిపారు. ఆదివారం మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకులు సయ్యద్ అబ్దుల్ రషీద్ స్మారక స్థూపానికి సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. స్తూపం వద్ద గల పార్టీ జెండాను చిన్ని తిరుపతయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం బిజెపి, ఆర్ఎస్ఎస్ వారి విష సంస్కృతికి నిర్వచనం అని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకే మోడీ ప్రభుత్వం పూనుకున్నట్లు ఉందన్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని శాఖల పరిధిలో పార్టీ జెండాలను ఆవిష్కరిస్తూ శతాబ్ది ఉత్సవాలకు నాంది పలుకుతున్నట్లు ఆయన చెప్పారు. గ్రామంలో పార్టీ బలోపేతం కోసం సయ్యద్ అబ్దుల్ రషీద్ చేసిన కృషి మరువలేనిదన్నారు. గ్రామంలో పార్టీ ఎంతో బలోపేతంగా ఉండేదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా గత వందేళ్లుగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో పోషించిన కీలక పాత్రను నేటి తరం ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య మాట్లాడుతూ శతాబ్ద కాలం పాటు ప్రజల పక్షాన నిలిచి పోరాడిన సిపిఐ వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగేందుకు ఈ ఉత్సవాలు దోహద పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ శతాబ్ది కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో అబ్దుల్ రషీద్ పార్టీ కార్యకర్తలను సమన్వయ పరచుకుంటూ, పార్టీని ఎంతో బలవంతంగా ముందుకు నడిపించే నాయకుడిగా గుర్తింపు పొందారు. సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబులు సిపిఐ శతవసంత ఉత్సవాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబాలెం గ్రామ శాఖ సిపిఐ పార్టీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, షేక్ జలీల్, సయ్యద్ జానీ, మహమ్మద్ జిలాని, నూతక్కి గ్రామ శాఖ కార్యదర్శి షేక్ మదీనా, తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెళ్ళ వెంకటయ్య, పంతగాని మరియదాసు, భాష, గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉచిత విద్యా, వైద్యం ప్రభుత్వ బాధ్యత అని సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం చాకలికుంటలోని కమ్యూనిస్టు బొమ్మలు సెంటర్‌లో శంకర కంటి వైద్యశాల సహకారంతో అంధత్వ నివారణ సంస్థ గుంటూరు జిల్లా వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే సీపీఐ ప్రజలకు ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తూ అట్టడుగు ప్రజానికానికి మరింత చేరవవుతుందన్నారు. ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని భారతదేశ రాజా &ంఅయగంలో కూడా పొందుపరచినట్లు తెలిపారు. కానీ పాలకుల నిర్లక్ష్యం, అవినీతి ఆలోచనలతో విద్య, వైదం పూర్తిగా ప్రైవేట్‌పరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించే అనేక కార్యక్రమాలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తునట్టు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో విచ్చేసిన వైద్యుల బృందం ప్రజలకు బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, నగర సమితి సభ్యులు చినపోతుల వెంకటరావు, అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాస్ వర్కర్ల పదవీ విరమణ 62ఏళ్లుగా కొనసాగించాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆప్కాస్ వర్కర్ల పదవీ విరమణ వయస్సు 62గా కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక నగరపాలక సంస్థ 1వ డివిజన్‌లో మున్సిపల్ కార్మికులతో మాల్యాద్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్మనెంట్ కార్మికులకు 62 సంవత్సరాలుగా కొనసాగిస్తూ ఆప్కాస్ కార్మికులకు 62 నుండి 60 సంవత్సరాలుగా చేయటం దుర్మార్గమని అన్నారు. దీంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నగరపాలక సంస్థలో 103 మంది పదవి విరమణ చేశారని, అలాగే ఈ సంవత్సరం 35 మందికి పదవి విరమణ ఉన్నదని అధికారులు తెలియజేస్తున్నారని దీనివల్ల కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. గతంలో లాగే 62 సంవత్సరాలుగా ప్రభుత్వం ఆప్కాస్ వర్కర్లకు కొనసాగించాలని, అలాగే రిటైర్డ్ అయిన వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న బదిలీ కార్మికులను ఆప్కాస్ లో పూర్తి కలపు కార్మికులుగా మార్పు చేసి పనిచేస్తూ చనిపోయిన వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో రిటైర్డ్ అయిన కార్మికులకు పూర్తిస్థాయిలో ఇప్పటివరకు పిఎఫ్, పెన్షన్ చెల్లించలేదని వెంటనే తగు చర్యలు తీసుకొని వారి సమస్యను పరిష్కరించాలని మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జి, దాసు, మరియమ్మ, అన్నమ్మ వీరమ్మ, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

వీవీఐటీయూలో యువజనోత్సవం

విశాలాంధ్ర-పెదకాకాని: మండల పరిధిలోని నంబూరులో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం నందు జాతీయ స్థాయి యువజనోత్సవం వివా-వివిఐటియూ 2025-26 వేడుకలు ఘనంగా ప్రారంభమయినాయి. వివిఐటియూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాంబాబు కొడాలి, ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈయువజనోత్సవానికి నేపథ్యంగా ఎంచుకున్న "యూనిటి ఇన్ ద స్ట్రీట్ ఆఫ్ చైనా " ప్రతిబింబించేలా యూనివర్శిటీ ప్రాంగణం మొత్తం చైనాలోని సంస్కృతులు, పురాణాల ఆకృతులతో తీర్చిదిద్దారు. చైనా దేశస్తుల సంస్కృతులు, సాంప్రదాయాల వస్త్ర ధారణతో కూడిన ప్రతిరూపాలను యువజనోత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేసారు. సాంస్కృతిక, సాంకేతిక, క్రీడా మూడు విభాగాల నుండి 94 అంశాలలో పోటీలు నిర్వహించగా వివిధ కళాశాలలకు చెందిన 9500 మంది విద్యార్థులు ఈపోటీలలో పాల్గొన్నారు. తొలిరోజు విద్యార్థులు పెద్దమొత్తంలో క్రీడా పోటీలలో పాల్గొని విశేషంగా రాణించారు. తొలిరోజు ముగింపు కార్యక్రమంలో అతిథులుగా వివిఐటియూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, సిద్దార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.పరుచూరి వెంకటేశ్వరరావు. అమెరికన్ ప్రొఫెసర్ డా.దండు రాజు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ప్రో.పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లడుతూ విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి యువజనోత్సవాలు ఉపయోగపడుతాయని జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల పెరుగుదలకు క్రీడలు కళలు దోహదపడుతాయని తెలిపారు. వివిఐటియూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలలో విద్యార్థులు అహ్లాదకరంగా పాల్గొనాలని, వివా వివిఐటియూ ద్వారా విద్యార్థులు మంచి అనుభూతులను దక్కించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిలోని స ృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈవేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. తొలిరోజు పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందచేసారు ఈకార్యక్రమములో ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ రిజిస్ట్రార్ డా.వై.మల్లిఖార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డా. కె.గిరిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నోటీసు

విల్ కేస్ నెం.03/2025

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం ప్లాట్ నం. 422, డి-బ్లాక్, అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్స్, ఆశ్రమం రోడ్డు, కాపురస్తులు ఆకుల వెంకట శివయ్య, తండ్రి : ఆకుల సిద్ధప్ప తన తాలూకు ఈ దిగువ తెలిపిన ఆస్తులు తన తదనంతరం తన సోదరుని కూతురుకి చెందులాగున ది. 14-07-2025 వీలునామాను ప్లాట్ నెం. 422, డి-బ్లాక్, అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్స్, ఆశ్రమం రోడ్డు, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. తన నివాసంలోని వీలునామాను వ్రాసిరి. తన పెద్దనాన్న గారు ది. 14-08-2025 సం॥రం తేదీన డాక్టర్ రమేష్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ మరణించినట్లుగా చెప్పుచూ ఆకుల శ్వేత గారు సదరు వీలునామాను విచారణ నిమిత్తం పటమట సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో ది. 10-12-2025 సం॥రం తేదీన దాఖలు చేసినారు. **ఆస్తుల వివరములు :**

1. ద్వి అంతస్తుల భవనం, డోర్ నంబర్ 15-5-13-2, ఆర్.ఆర్.ఎస్. కాలనీ, మదనపల్లి మునిసిపాలిటీ, అన్నమయ్య జిల్లా.

2. భూమి + 2 అంతస్తులు కలిగిన భవనం, డోర్ నెం. 10-91-1, ప్లాట్ నం. 17, ది గంగరాపు రామయ్య లేఅవుట్, సర్వే నం. 415/5, పొన్నుటిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.

3. రెండు ఖాళీ హౌస్ ప్లాట్లు, ప్లాట్ నంబర్లు 1 మరియు 2, మొత్తం విస్తీర్ణం 479.25 చదరపు గజాలు, సర్వే నంబర్ 776/1, సోమలగడ్డ వద్ద, చిన్న తిప్ప సముద్రం గ్రామ పంచాయత్, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.

4. నా అవిభాజిత భాగం కలిగిన వ్యవసాయ భూములు, కోటవూరు గ్రామం మరియు బీ.కోతకోట మండలం పరిధిలోని వివిధగ్రామ పంచాయితీలలో ఉన్నవి, అన్నమయ్య జిల్లా.

పైన వివరించిన వీలునామా పుట్టుక గురించి విచారణను ది. 06-01-2026 సం॥రం తేదీకి వాయిదా వేయబడినది. కనుక సదరు వీలునామా రిజిస్ట్రేషన్ గురించి ఆక్షేపణలను వాయిదా రోజున సాయంకాలం గం. 3.00 లకు స్వయముగా గాని లేక లాయరు గారి ద్వారా గాని తెలియపర్చుకోవలెను. సాక్షులను స్వయముగా హాజరు పర్చుకోలేని యెడల వాయిదాకు పది రోజులు అధి కారం పొందిన ఏజెంట్ మూలముగా గాని తప్పక హాజరుకావాలసినది. ముందుగా యీ కార్యాలయము ద్వారా సమనులు పంపుకొనవచ్చును.

సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం,
పటమట
తేది : 17-12-2025

(ఎస్. రేవంత్)
సబ్ రిజిస్ట్రారు, పటమట.

సీపీఐ శత వార్షికోత్సవాలు విజయవంతం చేయాలి

- అరుణ పతాకాలను ఆవిష్కరించాలి
- వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి
- పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-మాచర్ల: కొన్ని దశాబ్దాలుగా పల్నాడు ప్రాంత వాసులకు కలగా మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభించి నిర్మాణం చేపట్టాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్ లో జరిగిన ఏరియా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మారుతి వరప్రసాదరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంత వాసులకు వరికపూడిశెల ప్రాజెక్టు కలగా మిగిలిందన్నారు. ఇప్పటికైనా నిర్మాణం చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధాని మోడీ పాలనలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం కరువైందన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసేలా, కార్మికుల పొట్టగొట్టి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నా డన్నారు. మోదీ అరాచక పాలనకు చమర గీతం పలకా లంటే కార్మికులంతా ఏకం కావాలన్నారు. సీపీఐ ఆవిర్భవించి నేటికి వందేళ్లు పూర్తయ్యాయన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కోసం పాటుపడిన పార్టీ ఏదైనా ఉందంటే అది సీపీఐనే అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతా లతో నాడు తెల్లదొరలతో రెండు దశాబ్దాలపాటు భీకర పోరాటం కమ్యూనిస్టులు చేసినట్లు తెలిపారు. 100 సంవత్సరాల చరిత్రలో లక్షలాది మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసినట్లు తెలిపారు. 20 లక్షల ఎకరాల భూములు పేద మతి తరగతి కుటుంబాలకు ఇప్పించిన ఘనత సీపీఐదేనన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం పోరాడిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు. నాడు రజాకారులపై తిరుగుబాటు చేసి సీపీఐ ఎనలేని పోరాటం చేసినట్లు తెలిపారు. పెత్తందారులు, జమీందా రులు, భూస్వాములను ఎదిరించి పోరాడి పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచార న్నారు. వైసీపీ ప్రభుత్వంలో 7 మెడికల్ కాలేజీల నిర్మా ణాన్ని ప్రభుత్వమే తలపెడితే, నేడు సీఎం చంద్రబాబు పిపిపి విధానమంటూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నా రన్నారు. కాలేజీలను ప్రైవేటీకరణకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, నిధి సేకరణ, అభ్యర్థుల నమోదు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం ఒంటి అంశాలపై చర్చించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన వేముల గరిటారావు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. సమావేశంలో ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మాచర్ల, దుర్గి, రెంటచింతల, కారంపూడి మండల సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాశా శివ య్య, కేతావత్ రంగనాయకులు, షేక్ సైదా, తోపాటు మేకపోతుల చిన్న కోటిరెడ్డి, పూర్ణ చంద్రరావు, సిహెచ్ అమరేశ్వరరావు, కె వీరాచారి, కె బ్రహ్మాచారి, శ్రీనివాసరావు, వెనిగండ్ల చిన్న రామయోగి, చేపూరు శ్రీనివాసరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-అమరావతి: ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అమరావతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. పార్వతి అన్నారు. అమరావతి మండల గ్రామ వార్డు సచివాలయ అధికారి.యంజిఓ.టి రాజ బాబుతో లేమల్లె గ్రామంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్‌ను సంద ర్శించి జరుగుచున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందజేశారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో పార్వతి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో పిల్లలందరూ కూడా పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవా లని పల్స్ పోలియో కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను గురించి ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ కుమార్ ఇతర డాక్టర్లు హెల్త్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అల్లూరికి అండగా ఫజలుల్లా ఖాన్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - వినుకొండ : ప్రముఖ స్వాతంత్ర్య పోరాట వీరుడు, బ్రిటీష్ ముష్కరులను ముప్పుతిప్పలు పెట్టిన విప్లవకా రుడు అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, అలానే అల్లూరికి అండ దండలు అందించిన మహనీయులను కూడా మరువ రాదని వినుకొండ మునిసిపల్ చైర్మన్ షేక్ షకీలా దస్తగిరి అన్నారు. విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో ప్రముఖ చరిత్ర రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లా ఖాన్, షేక్ మదీనా అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏ సాలార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో షేక్ షకీలా, సీనియర్ న్యాయవాదులు పి.జె. లూకా, సి.హెచ్.ఎస్.ఎల్. మూర్తి మాట్లాడుతూ.. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులందరూ కలిసి మెలసి జాతీయోద్యమాన్ని నిర్మించారని తెలిపారు. మన్యం అడవులను కేంద్రంగా చేసుకొని గిరిజనులను చైతన్యం చేయడం ద్వారా బ్రిటీష్ ముష్కరులను నిద్రలేకుండా చేసిన సీతారా మరాజుకు ఫజలుల్లా ఖాన్, షేక్ మదీనా అండగా నిలిచిన విషయం జగద్విదితమన్నారు. చరిత్రలో దాగిన ఎన్నో విషయాలు సాహిత్యం ద్వారా వెలికి తీస్తున్న రచయిత నశీర్ అహ్మద్‌ని వారు అభినందించారు. సాహిత్యభిమానులు, విద్యా వంతుల, వేదిక సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీలోకి టీడీపీ వర్గీయులు చేరిక

విశాలాంధ్ర-అమరావతి: రెడ్ బుక్ పరిపాలనలో జరుగుతున్న అన్యా యాలు, అరాచకాలకు విసుగు చెంది పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూ రు శంకరరావు ఆధ్వర్యంలో వైసీ పీలో ఆదివారం. చేరారు. అమరా వతి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ షమీముల్లా, షేక్ షారుఖ్, షేక్ జరీనా, షేక్ షాజాది, షేక్ మీరాబీలకు పార్టీ కండువా వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని ప్రజలందరూ గమనిస్తున్నారని మళ్లీ జగనన్న ప్రజా సంక్షేమ పాలన త్వరలో వస్తుందని అన్నారు.

ఆర్టీసీ కార్మికులకు సత్కారం

విశాలాంధ్ర - వినుకొండ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆర్టిసి నెల్లూరు జోనల్ చైర్మన్ ఎస్ సురేష్ రెడ్డి ఆదివారం వినుకొండ ఆర్టీసీ డిపోను సందర్శించారు. వివిధ భాగాల్లో తమ విధులు అంకితభావంతో పనిచేస్తూ గుర్తింపు పొందిన ఉద్యోగులు, కార్మికులకు అభినందనలు తెలిపి శాలువాలతో సన్మానించి సత్కరించారు. అలాగే గ్యారేజ్లో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ అధికారుల్లో ఎంప్లాయిస్ యూనియన్ లో మంచి గుర్తింపు పొందిన ఎస్.కె ఖాజాను ఘనంగా సన్మానించి సత్కరించి కొనియాడారు.

బస్సు ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-దుర్గి: ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముటుకూరు బస్టాండ్ సెంటర్లో జరిగింది. వివరాల ప్రకారం శిరిగిరిపాడు నుంచి నర్సరావుపేట వెళ్ళే ఆర్టీసీ బస్సు ఆదివారం ఉదయం 6 గంటల 30 నిమషాలకు ముటుకూరు బస్టాండ్ సెంటర్‌కు చేరుకుంది. ప్రయాణికులు బస్సు ఎక్కారు. ముటుకూరులో నివాసం ఉంటున్న మిరియాల లక్ష్మీ (28)ప్రతి రోజు ఉదయాన్నే పట్లవీడు నుంచి ముటుకూరు మీదుగా మాచర్ల వెళ్ళే ఆర్టీసీ బస్సులో కూలి పనులు నిమిత్తం మాచర్ల వెళ్ళుతుంది. ఈక్రమంలో బస్టాండ్ సెంటర్లో ఆగి ఉన్న నర్సరావుపేట బస్సును పట్లవీడు బస్సు అనుకొని ఎక్కెందుకు బస్సు ముందు గుండా లక్ష్మీ వెళ్లుచుండగా డ్రైవర్ గమనించకుండా బస్సు ముందుకు వెళ్లగా ఆమె టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని యాక్సిడెంట్ జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలకి భర్త అంకారావు ఉన్నారు.

హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - దాచేపల్లి : కేసానపల్లిలోని గీతా గురుకులం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత హెూమియో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గుంటూరుకు చెందిన హెూమియో డాక్టర్ కోదండరామిరెడ్డి దాదాపు 125 మంది రోగులను పరీక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనిశెట్టి సాంబశివరావు హెూమియో మందులను ఉచితంగా ఇచ్చారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండ లంలో విజయవంతంగా కార్య క్రమం నిర్వహించారు. పెదకూరపాడు మూడు సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్య క్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, జిల్లా టిడిపి కార్యదర్శి ఆర్తి మల్ల రమేష్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రెండు చుక్కలు బిడ్డ భవిష్యత్తును మారుస్తుందని పోలియో రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకునేందుకు రెండు చుక్కలే చాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెలుగొండ రెడ్డి, ఆదిత్య, సూపర్వైజర్ దిలీప్ మాట్లాడుతూ సోమ, మంగళవారం డోర్ టు డోర్ పోలియో చుక్కలు చిన్నారులకు వేయనున్నట్లు తెలిపారు. అనుపమ, ఏఎన్ఎం అనూష కుమారి, ఆశా కార్యకర్తలు పరిశుద్ధ స్వప్న వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జానీకి టీడీపీ అధ్యక్ష పదవిపై హర్షం

విశాలాంధ్ర-అమరావతి: మైనార్టీకి ప్రాధాన్యత ఇచ్చేది ఒక్క టిడిపి మాత్రమే అని టీడీపీ మరోసారి రుజువు చేసిందని పలువురు టీడీపీ నాయకులు అన్నారు. గత 10 ఏళ్లుగా పార్టీకోసం అనేక కేసులుపెట్టించు కొని ,మైనార్టీ ,బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిన.అమరావతికి చెందిన ఎస్.కె జానీసైదాకు అధిష్టానం పల్నాడు జిల్లా పార్లమెంట్. అధ్యక్షునిగా ప్రకటించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-రెంటచింతల : పశర్లపాడులో కౌలు రైతు ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకుల సమాచారం ప్రకారం వీరేపల్లి వెంకటేశ్వర్లు(48) కొన్నేలుగా ఐదు ఎకరాల సాగుభూమి కౌలుకు తీసుకొని పత్తి, మిర్చి సాగు చేస్తున్నాడు. పెట్టుబడులు పెరిగి దిగుబడులు తగ్గి మద్దత్తు ధర లభించిక సుమారు 10రూ.లక్షలు అప్పుల పాలైనాడు. అమ్మి అప్పులు తీర్చేందుకు ఆస్తులు లేకపోవటంతో మనస్థాపానికి గురైన శనివారం పురుగు మందు తాగాడు. వెంటనే గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్య చికిత్సలు పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మ ృతిచెందాడు. వీరికి భార్య, ఇద్దరు పిల్లలు సంతానం కల్గి ఉన్నాయి. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సంతాపం వెలిబుచ్చారు. పోలీసులు కేసు పరిశీలిస్తున్నారు.

97శాతం పల్స్ పోలియో

విశాలాంధ్ర- దుర్గి: మండలంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమాన్ని జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చార్లెస్ వెస్లీ పరిశీలిం చారు. దుర్గి, ముటు కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అయిదేళ్ల లోపు 4637 చిన్నారులు ఉండగా వారిలో 4523 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు డా.భానుప్రకాష్, డా.సుదర్శన్ తెలిపారు. దుర్గి పిహెచ్ సి పరిధిలో 97.8 శాతం, ముటుకూరు పిహెచ్ సి పరిధిలో 96.7 శాతం చుక్కలు వేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓలు కల్పన, జి.రామాంజ నేయులు, హెచ్ఈ బి.శ్రీనివాసరావు, యంపిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త సద్గురు బాబు, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

గ్రామంలో పల్స్ పోలియో

విశాలాంధ్ర-క్రోసూరు: క్రోసూరు మండలం క్రోసూరు గ్రామంలో నాలుగు రోడ్ల సెంటర్లో, చెక్ పోస్ట్ వద్ద పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఐదు సంవత్సరంలోపు చిన్నారులకు పోలియో రెండు చుక్కలు కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కల వేశారు. ప్రభుత్వ హాస్పిటల్లోనూ, ఎస్టీ బీసీ కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : ఐదేళ్ల లోపు చిన్నారుల్లో పోలియో వ్యాధి నియంత్రణకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజ నేయులు కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జీవి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సౌజన్యంతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం 34 వేల పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజ యవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పనిచేస్తున్నాయని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పల్స్ పోలియో చుక్కల మందు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి వ్యాధులు రాకుండా కాపాడుతుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందని 22, 23 తేదీల్లో సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. పేదవానికి సైతం కార్పొరేట్ వైద్యం అందించే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఒక్కొక్కరికి 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ను కల్పిస్తూ ఏప్రిల్‌లో అందుబాటులోకి తీసు కురానున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఆరోగ్యశాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనారో గ్యంతో బాధపడుతున్న రోగులకు, గర్భిణీలకు పండ్లను పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఎంఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు నిరంతరంగా వైద్య సేవలు అందుబాటులో ఉండేవని గుర్తు చేశారు. కానీ నేటి కూటమి ప్రభుత్వ పాలనలో పేద ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను పూర్తిగా వినియో గించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇది అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఆయన స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం బాగుందని మీరు చెబుతున్నారు. అయితే వినుకొండ ప్రభుత్వ ఆసుప త్రిలో రోజూ ఎంతమందికి సమర్థవంతమైన వైద్యం అందుతోంది? పేద ప్రజల పరిస్థితిపై మీ సమాధానం ఏమిటి? అంటూ ప్రశ్నించారు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిని వెంటనే మెరుగుపర్చాలని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు పి.ఎస్. ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అమ్మిరెడ్డి అంజి రెడ్డి, పట్టణ కన్వీనర్ కొత్తమాసు శివ, మైనార్టీ సెల్ అధ్యక్షులు మరియు అన్ని మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, అలాగే వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నియోజకవర్గం లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా చిల కలూరిపే టలో విడదల రజిని నివాసం వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగన్‌మోహన్ రెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైయస్ జగన్ రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో కూడా ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఇచ్చిన మాట కోసం ప్రజల పక్షాన నిలబడి, ఢిల్లీ అధిష్టానాన్నే ఢీకొన్న ధైర్యశాలి నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం విడదల రజిని నివాసం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఎడ్లపాడు మండలం సొలస గ్రామంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మద్దూరి విజయ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విడదల రజిని ప్రారంభించారు. సొలస గ్రామంలో పర్యటించిన ఆమె వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు.

ప్రజానాయకుడికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-అమరావతి: ప్రజలకు ఇచ్చిన మాటను, హామీని ఎంతటి కష్టం అయిన నెరవేర్చే దిశాలి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం అమరావతిలో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే ముఖ్యంగా పని చేసిన ప్రజానాయకుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న రెడ్ బుక్ రాజ్యం పోయి మళ్ళీ మన జగనన్న ప్రజా సంక్షేమ పాలన రావాలని కోరారు. కరోనతో ప్రపంచం మొత్తం అతలాకుతలం అయిన ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి పేద ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా నిలిచిన నాయకుడు జగన్ అన్నారు. అనంతరం అమరావతి గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగుల కోసం ఏర్పాటు చేసిన పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

సత్తెనపల్లి క్రికెట్ లీగ్ -3 ప్రారంభం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లి శరభయ్య హై స్కూల్ క్రీడామైదానం లో ఆదివారం సత్తెనపల్లి క్రికెట్ లీగ్ -3 రెండోవ రోజు ఫస్ట్ మ్యాచ్ పల్నాడు ఓవర్సీస్ దమ్మాలపాడు పవర్ కింగ్స్ జట్లు మ్యాచ్ కి ముఖ్య అతిథిగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది,నరిశేటి వేణుగోపాల్ హాజరై క్రీడాకారులతో పరిచయం చేసుకొన్నారు. ఆదివారం పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ఇటువంటి పోటీలు ఉత్సాహం కలిగిస్తాయన్నారు.క్రీడలలో రాణించి మంచి ప్రభుత్వం ఉద్యోగాలు పొందవచ్చు నన్నారు. మంచి భవిష్యత్ ఉంటుందని తెలియజేశారు. పోటీలను ఎంతో అదు తేంగా నిర్వహిస్తున్న కొత్త రామక ృష్ణ, నంబూరు అనిల్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈకార్యక్రమంలో కోట్ల ఆంజనేయులు, లీగ్ నిర్వాహకులు కొత్త రామ కృష్ణ, అనిల్ కమిటీ సభ్యులు ఇరుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పోలియో రహిత సమాజ సాధనకు 0 - 5 ఏళ్ళు లోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించే బాధ్యత తల్లిదండ్రులదేనని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కోరారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మాచర్ల బస్టాండు వద్ద పోలియో చుక్కల కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు భవిష్యత్ లో పోలియో రాకుండా వివరిస్తూ ఎమ్మెల్యే చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు తోపాటు మార్కెట్ యార్డు చైర్మన్ తురక వీరాస్వామి, పల్నాడు జిల్లా తెదేపా మాణిక్య విభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, అమీర్ అలీ, పట్టణ పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, లైమ్ అసోషియేషన్ అధ్యక్షులు కోటా హరి, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : సీపీఐ 101వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పార్టీ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కార్యకర్త లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన షేక్ హుస్సేన్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, మహిళలు, వ్యవసాయ కూలీలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, పార్టీ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, నేతలు బుర్రి క ృషా?రెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, పత్తిపాటి నాగరాజు, యడ్ల భాస్కర్, శాంతి, రామయ్య, మురికిపూడి సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - నరసరావుపేట : పల్నాడు జిల్లా కలెక్టరేట్ లోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క ృతిక శు క్లా, టీటీడీ బోర్డు సభ్యులు జంగా క ృషా?మూర్తి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్ పర్సన్ గోనుగుంట్ల కోటేశ్వర రావులు పాల్గొన్నారు. సీనియర్ పాస్టర్లు బైబిల్ పఠనం గావించి, క్రీస్తు ఉపదేశం వినిపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ క్రీస్తు అవలంబించిన జాలి, దయ, కరుణ, క్షమ అందరికీ అనుసరణీయమన్నారు. క్రైస్తవులకు కళ్యాణ మండపం, క్రైస్తవ వేడుకలకు స్థలం కేటాయింపుపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని టీటీడీ బోర్డు సభ్యులు జంగా క ృషా?మూర్తి అన్నారు. భిన్న మతాలు, కులాలు ఉన్న దేశంలో సర్వమత సామరస్యం అవసరమన్నారు.రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్ పర్సన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్ల సంక్షేమం కోసం ప్రతి నెలా ఒక్కో పాస్టర్ కు రూ. 5000 చెల్లిస్తోందన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర - దాచేపల్లి: టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి గామాలపాడులో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. చిన్నారులకు పీహెచ్ సీ వైద్యులు, సిబ్బంది పోలియో చుక్కలు వేశారు.

మహిళలకు ఉచిత బస్సు విజయవంతం

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : ప్రభుత్వ సూపర్ సిక్స్‌లోని ఉచిత బస్సు పథకాన్ని బస్సులు తక్కువగా ఉన్నా విజయవంతం చేయడంలో ఆర్టీసీ ఉద్యోగులది కీలకపాత్రని ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ ఎస్ సురేష్ రెడ్డి అన్నారు. పిడుగురాళ్ల ఆర్టీసీ డిపోను జోనల్ చైర్మన్ ఎస్. సురేష్ రెడ్డి, పల్నాడు డీపిటిఓ టి.అజిత కుమారి సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ అభివ ృద్ధికి అవసరమైన అనేక సూచనలు చేశారు. ప్రధానంగా స్వఛ్ఛ ఏపీఎస్ఆర్టీసీ బస్‌స్టేషన్ల నిర్వహణపై ప్రత్యేక ద ృష్టి సారించామన్నారు. డిపోలో అవసరమైన పెద్ద డస్ట్‌బిన్లు, బస్‌స్టేషన్ శుభ్రత కోసం వాషింగ్ మరియు స్వీపింగ్ సామగ్రిని అందజేశారు. అలాగే బస్‌స్టేషన్ మరియు గ్యారేజ్‌లో పనిచేస్తున్న స్వీపింగ్ సిబ్బందికి స్వెటర్లు, చీరలు, ఎప్రాన్లు పంపిణీ చేశారు. డిపోలో అన్ని విభాగాలలో ఉత్తమ పనితీరు కనపరిచిన ఉద్యోగులు మరియు అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని చైర్మన్ సురేష్ రెడ్డి సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల డిపో మేనేజర్ బి కోటేశ్వరనాయక్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో 95.69 శాతం

విశాలాంధ్ర-రెంటచింతల : సామూహిక పోలియో చుక్కలు ఆదివారం 95.69 శాతం మంది చిన్నారులకు వేసినట్లు పిహెచ్సీ వైద్యులు నర్రా కృషా?రెడ్డి తెలిపారు. మండలంలో 0-5 వయస్సు గల్గిన చిన్నారులు 3569 మంది పేర్లు నమోదు కాగా 3535 మంది పిల్లలకు చుక్కలు వేశామన్నారు. మాజీ మండల ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్ రెడ్డి చిన్నారులకు చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాతలు చెంచు రామారావు, నరేంద్రరెడ్డి ఆహార పొట్లాలు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి,మండల టౌన్ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, పీహెచ్సీ మాజీ చైర్మన్ బోడపాటి రామక ృష?,సొసైటీ అధ్యక్షుడు తుమ్మా జోజిరెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

సీపీఐ శత వార్షికోత్సవ సభ ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర- సత్తెనపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ 100వ వార్షికోత్సవం డిసెంబర్ 26వ తేదీ సత్తెనపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఆదివారం సాయంత్రం సత్తెనపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిలుగా సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి హుస్సేన్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పోరాట చరిత్రను, స్వాతంత్ర పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర, స్వాతంత్రం అనంతరము భూ పోరాటాలు చేసి పేద బడుగు బలహీన వర్గాల కు ఇళ్ల స్థలాల పంపిణీ కి క ృషి చేసిందన్నారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభ తెలంగాణ జిల్లాలోని ఖమ్మం పట్టణంలో జనవరి 18 2026న జరగబోయే బహిరంగ సభకు వేలాదిమంది హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముసునూరి రమేష్ బాబు, పట్టణ ప్రముఖ సిపిఐ నాయకులు ఆర్. శేషయ్య, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, పొన్నూరు రోశయ్య, మన్నెం నరసింహారావు, నాయకులు షేక్. మహబూబ్ సుభాని, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి అంజిరెడ్డి, తోట రామ తిరుపతిరావు, నల్లబోతుల శ్రీను, క్రోసూరు మండల నాయకులు పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో గుర్రం పాపిరెడ్డి చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో గుర్రం పాపిరెడ్డి చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం ప్రదర్శితం అవుతున్న విజయవాడలోని జయరాం థియేటర్ కు చిత్ర యూనిట్ విచ్చేసి సినిమాను విజయవంతం చేసిన ప్రేక్షకులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గుర్రం పాపిరెడ్డి చిత్రములోని కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నాయని ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పక వీక్షించాలని ఈ సందర్భంగా హీరోయిన్ ఫరియా అబ్దుల్లా ప్రేక్షకులను కోరారు. హీరో నగేష్ అగస్త్య, హీరోయిన్ ఫరీయా అబ్దుల్లా జంటగా నటించిన గుర్రం పాపిరెడ్డి చిత్రం ఇటీవల విడుదలై ఘనవిజయం సాధించింది. చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా యూనిట్ సభ్యులు గాంధీనగర్లోని జయరాం థియేటర్ కు విచ్చేసి ప్రేక్షకులను నేరుగా కలిసి చిత్రాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ గుర్రం పాపిరెడ్డి చిత్రం విడుదలైన అన్ని కేంద్రాలలో హిట్ టాక్ సంపాదించి ప్రేక్షకులను అలరిస్తోందని తెలిపారు. చిన్న చిత్రాన్ని విజయం వంతం చేసిన ప్రేక్షకులను కలిసి వారికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు విజయోత్సవ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. తాము వెళ్లిన ప్రతి థియేటర్లో ప్రేక్షకులు తమకు బ్రహ్మరథం పట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు మురళి మనోహర్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తీశారని కామెడీ థ్రిల్లర్ అంశాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటున్నాయని తెలియజేశారు. ఈ సినిమా కుటుంబ సమేతంగా చూడవచ్చని ఏవిధమైన అసభ్య సన్నివేశాలు లేవని ఆమె స్పష్టం చేశారు. కుటుంబ సమేతంగా వచ్చి కామెడీని ఆస్వాదించి ఎంజాయ్ చేయవచ్చని ఆమె ప్రేక్షకులను కోరారు..అనంతరం మరో కమెడియన్ రాజ్ కుమార్ కసిరెడ్డి మాట్లాడుతూ గుర్రం పాపిరెడ్డి చిత్రం తన కెరీర్లో మరో గుర్తిండి పోయే చిత్రమని చెప్పారు. ఈ సినిమాలో ప్రతి సన్నివేశాన్ని ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తూ చూస్తున్నారని కామెడీ డైలాగులకు ప్రేక్షకులు చప్పట్లు కొడుతున్నారని తెలిపారు. అనంతరం దర్శకుడు మురళి మనోహర్ మాట్లాడుతూ గుర్రం పాపిరెడ్డి చిత్రం అఖిలాంధ్ర ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తోందని చెప్పారు. ఈ సినిమాను విజయవంతం చేసిన ప్రేక్షకులను నేరుగా కలిసి వారికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు విజయోత్సవ యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. సమావేశంలో చిత్ర నిర్మాతలు వేణు సద్ది, అమర్ బుర్ర, తదితరులు పాల్గొన్నారు.

మ్యూజికల్ నైట్ పోస్టర్ ఆవిష్కరించి రాహుల్ సిప్లిగంజ్

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్: న్యూ ఇయర్ ని పరిష్కరించుకొని అమిగోస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన హాయ్ ల్యాండ్లో మ్యూజికల్ నైట్ జరగనుందని ఆస్కార్ అవార్డు సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తెలిపారు. మ్యూజికల్ నైట్ లో మాస్ పాటలతో ప్రేక్షకులను ఉర్రుతలుగించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఈ ఈవెంట్ లో విజయవాడ గుంటూరు ప్రజలందరూ పాల్గొనాలని ఆయన కోరారు.. నగరంలోని ఒక షోరూమ్ లో న్యూ ఇయర్ సందర్భంగా నిర్వహించే మ్యూజికల్ నైట్ పోస్టర్ను ఆస్కార్ అవార్డు సింగర్ రాహుల్ సిప్లిగంజ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమిగోస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను విజయవాడ నగరంలో జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు . చాలా సంవత్సరాల తర్వాత విజయవాడ నగరంలో మ్యూజికల్ నైట్ లో పాల్గొంటున్నానని ఆయన తెలియజేశారు. ఈనెల 31వ తేదీన హాయ్ ల్యాండ్లో ఈ మ్యూజికల్ నైట్ జరగనుందని తనతోపాటు మరో 30 మంది సింగర్స్ మ్యూజికల్ లైవ్ షోలో పాల్గొంటారని చెప్పారు. సుమారు 6000 మంది ప్రేక్షకులు మ్యూజికల్ నైట్ కు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. న్యూ ఇయర్ వేడుకలను విజయవాడ గుంటూరు ప్రజల మధ్యన జరుపుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. RRR సినిమాలో నాటు నాటు పాట తనకెంతో ఇష్టమని ఆ పాటకు ఆస్కార్ అవార్డు రావడం తన జీవితంలో మర్చిపోలేని రోజని ఆయన పేర్కొన్నారు. మాస్ పాటలతో ప్రేక్షకులను ఉర్రుతలూగించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని విజయవాడ గుంటూరు ప్రజలు ఈ మ్యూజికల్ నైట్ కు వచ్చి న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మకుట శ్రీ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ పార్ట్నర్ అరవింద్ బాబు మాట్లాడుతూ అమిగోస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజికల్ లైవ్ షోకు తాము ప్రధాన స్పాన్సర్ గా ఉన్నామని తెలిపారు. రాహుల్ సిప్లిగంజ్ విజయవాడలో మ్యూజికల్ నైట్ లో పాల్గొనేందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడ గుంటూరు ప్రజలు న్యూ ఇయర్ వేడుకను మ్యూజికల్ నైట్ లో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అమిగోస్ ఈవెంట్స్ ప్రతినిధులు ఉయ్యూరి మాధురి ,ప్రసన్న మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన హాయ్ ల్యాండ్ లో రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ నైట్ జరుగుతుందని తెలిపారు. మ్యూజికల్ నైట్ కి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సుమారు 6000 మంది ప్రేక్షకులు వచ్చే విధంగా అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. ఈవెంట్ కు వచ్చే ప్రేక్షకులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. టికెట్స్ బుక్ మై షో లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. మ్యూజికల్ నైట్ లో ప్రజలందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

సాయి మేధాలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -విజయవాడ: నగరంలోని సాయి మేధా కోచింగ్ సెంటర్లో సెమీ క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ ప్రాంగణాన్ని రంగురంగుల బెలూన్లతో అందంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కెమిస్ట్రీ లెక్చరర్ ఐవి రావు, ప్రొఫెసర్లు జాన్, రాజు లు పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పొట్టిశ్రీరాములు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సంతానం క్రిస్మస్ కేక్ కట్ చేసి స్టాఫ్ , విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయి మేధా కోచింగ్ సెంటర్ చైర్మన్ జి రమణ, విజయవాడ బ్రాంచ్ డైరెక్టర్ మజ్జిగ బాలకృష? ఆధ్వర్యంలో ఈ సంస్థ ఎంతో మంది విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దిందని కొనియాడారు. నెంబర్ వన్ కోచింగ్ సెంటర్గా నిలుస్తూ, పండుగల ఔన్నత్యాన్ని చాటేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షదాయకమని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

ఐవీఎం సేవలు ప్రశంసనీయం

మండలి వెంకట్రామ్

ఐవీఎంలో ఘనంగా సెమీ క్రిస్మస్

విద్యార్థులకు బహుమతులు

ఆకట్టుకున్న క్రీస్తు జననం నాటిక

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో బాధితులకు అండగా నిలుస్తున్న సంస్థ ఐవీఎం అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ కార్యాలయంలో ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు క్రీస్తు జననం నాటిక ప్రదర్శించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సమాజంలో పేదల అవసరాలు గుర్తించి విస్తృత సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థ ఐవీఎం అన్నారు. ముఖ్యంగా కృష్ణానదికి భారీ వరదలు వచ్చిన సమయాల్లో వేలాది కుటుంబాలకు నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు అందించి ఆదుకున్నారని తెలిపారు. కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలోను సురేష్ సేవలు అభినందనీయం అన్నారు. ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు తమ సంస్థ ద్వారా చదువుకునే పేద విద్యార్థులను తమ కన్న బిడ్డల్లా చూసుకుంటూ వారి విద్యాభ్యాసానికి ఇతోధికంగా సహకారం అందిస్తూ ఇప్పటివరకు వేలాది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గ్రామీణ అభివృద్ధికి కీలకంగా మహిళా ఆర్థిక స్వావలంబన నిలుస్తుందని గ్రహించి, నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించడంతోపాటు ఉచితంగా కుట్టు మిషన్లు కూడా సమకూరుస్తూ వందలాది పేద మహిళల జీవితాల్లో మార్పు తెస్తున్నారన్నారు.

ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరించి ప్రతి ఒక్కరూ దైవం పట్ల, తమ పొరుగు వారి పట్ల సంపూర్ణ హృదయంతో ప్రేమ కలిగి ఉండాలని కోరారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా మండలి వెంకట్రామ్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు అతిథుల చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు అందచేశారు. క్రిస్మస్ కాండిల్ సర్వీస్ నిర్వహించారు. నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించారు. కార్యక్రమంలో చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, సీఐ కే.ఈశ్వరరావు, నాయకులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ, మత్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమతి అమరావతి సీజన్ - 10 ఆడిసన్స్‌కి విశేష స్పందన

అంగరంగ వైభవంగా నిర్వహణ, ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

చీరకట్టు సంప్రదాయాన్ని చాటిన మహిళామణులు

జనవరి 10న ఐలా గార్డెన్స్‌లో ఫైనల్స్‌కు సన్నాహాలు

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట :- అమరావతి అభివృద్ధితో పోటీ పడుతూ తేజస్ ఎలైట్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమతి అమరావతి సీజన్ -10 ఆడిషన్స్‌కు మహిళల నుంచి విశేష స్పందన లభించినట్లు తేజస్ ఎలైట్ ఈవెంట్స్ సీఈవో ప్రదీప్ చౌదరి తెలిపారు. ఆదివారంనాడు నగరంలోని హెూటల్ నోవాటెల్‌లో నిర్వహించిన శ్రీమతి అమరావతి ఆడిషన్స్ అంగరంగ వైభవంగా జరిగాయి. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పారు. 35 ఏళ్ళలోపు ఉన్న మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పదాహారణాల తెలుగుంటి ఆడపడుచు సోయగాన్ని నిండైన చీరలో మేళవించి ర్యాంప్ వాక్‌లో పాల్గొని భారతీయంలో చీరకు ఉన్న ప్రత్యేకతను చాటారు. గతంలో శ్రీమతి అమరావతి పోటీల్లో గెలుపొందిన విజేతలు దేశ విదేశాల్లోని వివిధ కార్యక్రమాల్లో కూడా విజేతలుగా నిలిచారని ప్రదీప్ చౌదరి పేర్కొన్నారు. గత తొమ్మిది సీజన్లు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 10వ సీజన్‌లోకి అడుగుపెట్టిన అనంతరం ఈ సీజన్‌కు కూడా మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆయన హర్షం వక్తం చేశారు. ఆడిషన్స్‌కు సుమారు 52 మంది రిజిష్టర్ అవగా 34 మంది స్వయంగా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. అలాగే జనవరి 10వ తేదీన నగరంలోని ఐలా గార్డెన్ నందు ఫైనల్స్ జరుగుతాయని, ఆ రోజున జరిగే కార్యక్రమానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, అతిథులు హాజరవుతారని వెల్లడించారు. భారతీయ సాంప్రదాయాల్లో కట్టు.. బొట్టుకు ఉన్న పవిత్రతను చాటిచెప్పే కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఫోనిక్స్ గ్రీన్ వ్యాలీ గ్రూప్ టైటిల్ స్పాన్సర్‌గాను, కో స్పాన్సర్‌గా వసుధ మరియు మా జ్యువెలరీ వారు ఉన్నారని తెలిపారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ కళ్యాణి, డాక్టర్ పద్మజ, డాక్టర్ అనిత వ్యవహరించారు.లి

జగ్గయ్యపేటలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మార్గదర్శకత్వంలో ఆదివారం బుద్ధ విహార్ పార్కులోని గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రం వద్ద ప్రపంచ ధ్యాన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. పొన్నం మమత వారి ధ్యాన సందేశంలో నిత్యజీవితంలో ధ్యానం ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు జగ్గయ్యపేట ప్రాంతానికి ,2200 సంవత్సరాలకు పైగా ధ్యానంతో ఉన్న అనుబంధం గురించి ప్రజలకు వివరించారు.గౌతమ బుద్ధుని ప్రముఖ శిష్యుడైన ఆచార్య నాగార్జునుడు జగ్గయ్యపేట ధనం బోడు కేంద్రంగా ఒక బౌద్ధారామం స్థాపించి ధ్యాన విద్యను బోధించాడని చరిత్ర చెబుతోంది. క్రీస్తు పూర్వమే చైనా , జపాన్ , ఇండోనేషియా, బర్మా వగైరా దేశాల నుండి బౌద్ధ భిక్షువులు జగ్గయ్యపేట ధనం బోడు బౌద్ధారామానికి వచ్చి విద్యను అభ్యసించి వెళ్లే వారని ప్రతీతి. ఈ కార్యక్రమంలో గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రం కమిటీ ప్రెసిడెంట్ బి. వి. రామారావు , జనరల్ సెక్రెటరీ పసుపులేటి సత్య శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు వీరవల్లి శ్రీనివాసరావు , చిన్నం సీతారామకృష? ప్రసాద్ , పొన్నం మమత , సాంబశివరావు , శ్రీనివాసరావు, అశోక్ , సునీత పాల్గొని ధ్యానం ప్రాముఖ్యత తెలియజేశారు.

గంపలగూడెంలో హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర-గంపలగూడెం : ధర్మాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని అందుకోసం హిందూ బంధువులు అందరూ ధర్మాన్ని కాపాడాలని లలితా పీఠం పూజ్యశ్రీ ఆదిత్యానంద భారతి స్వామి హిందూ బంధువులకు పిలుపునిచ్చారు ఆదివారనాడు స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆవరణలో జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రవచనం ప్రవచించారు. ప్రతి కుటుంబంలో హిందుత్వం పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. హిందువులుగా భారతదేశంలో జన్మించటం అదృష్టమని అలాంటి హిందూ దేశాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని సూచించారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీమాన్ వంశీధరప్రభూజిమాట్లాడుతూ శ్రీకృష?డు పాండవుల్లో పెద్దవాడైన ధర్మరాజును ప్రభువును చేయాలని అందు వలన ధర్మం నాలుగు పాదాలు నడుస్తుందని అందుకు కౌరవుల మీద యుద్ధం చేయాలని అర్జునుడికి హితబోధ చేశారని అలానే మనం కూడా ధర్మాన్ని కాపాడాలని సూచించారు. హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పిన్నెం.వెంగళరావు మాట్లాడుతూ హిందువులంతా ఏకం కావాలని కులాలు, మతాలు పక్కనపెట్టి అందరూ ఏకమైతేనే హిందూ ధర్మం బ్రతికి బట్ట కడుతుందని సూచించారు. హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షులు చారు గుండ్ల. సుబ్బారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కాజా. రవికుమార్, కొత్తగుండ్ల. నరసింహారావు పాల్గొన్నారు. జిడుగు. నాగభూషణం, సెనగపాటి. వెంకటేశ్వరరావు లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఎన్సివిఇటి, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖతో కలిసి తన పాత్రను మరింత బలోపేతం చేసిన ఫ్లిప్‌కార్ట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశానికి చెందిన స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, భారత్‌లో నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ స్కిల్ ఇండియా మిషన్‌కు మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో, నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎన్.సి.వి.ఇ.టి.)తో ఒప్పందం కుదుర్చుకుంది. వేగంగా విస్తరిస్తున్న భారత ఈ-కామర్స్ మరియు లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేసే మానవ వనరుల కోసం జాతీయంగా గుర్తింపు పొందిన, పరిశ్రమ ఆధ్వర్యంలోని నైపుణ్య మార్గాలను రూపొందించడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యం. ఈ ఒప్పంద కార్యక్రమం న్యూఢిల్లీలోని కౌశల్ భవన్‌లో, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎంఎస్డిఇ), ఎన్సివిఇటీకు చెందిన ఉన్నతాధికారుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ కార్యదర్శి, అలాగే ఎన్సివిఇటి చైర్‌పర్సన్ దేబశ్రీ ముఖర్జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌కు చెందిన చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్, ఎన్సివిఇటి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రొఫెసర్ డా. అశోక్ కుమార్ గాబా, ఎన్సివిఇటి డైరెక్టర్ లెఫ్టినెంట్ కర్నల్ విక్రమ్ సింగ్ భాటి తదితర ప్రముఖులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సేవను గుర్తుచేయడానికే సత్కారం

శ్రీగురుధామ్ ధర్మక్షేత్రం ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఆదర్శం: మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

శ్రీగురుధాంలో వైభవంగా సద్గురు సేవా పురస్కారాలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : సద్గురు శ్రీ శివానంద మూర్తి భగవానుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ గురుధాం ధర్మక్షేత్రంలో ఆదివారం శ్రీ శివానంద ఎమినెంట్ సిటిజన్ అవార్డు పురస్కారాల మహెూత్సవం జరిగింది. శివశ్రీ గెంటేల వెంకటరమణ వసంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి చెందిన అంకాలజిస్ట్ డాక్టర్ సి.కె నాయుడు, విజయవాడ ఆర్కే ఆసుపత్రికి చెందిన ఆర్.ఈశ్వర్, జగ్గయ్యపేట శ్రీరామ హాస్పిటల్ కి చెందిన డాక్టర్ బి యోగిరాంలకు జరిగిన సేవా పురస్కార కార్యక్రమంలో తెలంగాణ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనకు చిరకాలంగా పరిచయం ఉన్న శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో జరిగే సేవా కార్యక్రమాలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గెంటేల వెంకటరమణ మాట్లాడుతూ దేశసేవాహితంగా జరుగుతున్న మంచిని గుర్తించి సమాజానికి గుర్తు చేయడానికి సత్కార కార్యక్రమాలు నిర్వహిస్తారు అన్నారు ఈ ఫలాపేక్ష లేకుండా సమాజం కోసం కృషి చేసే వారిని గుర్తించి గుర్తు పెట్టుకోవడం సమాజం బాధ్యత అన్నారు. సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఒక గురుధాం లోనే అందరం రాజకీయాలకతీతంగా ఒక తల్లి పిల్లలుగా కలిసి పోతామని అన్నారు. శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ గురుధాం నిర్వహించే సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరం అనుసరించ దగినవని తప్పక వాటిని విస్తరింప చేయాలని అన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఉన్నతమైన ఉద్దేశంతో జరిగే ఈ సత్కార్య కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. భీమిలి నుండి విచ్చేసిన సద్గురు శ్రీ శివానందమూర్తి అను యయులు రాఘవేంద్రన్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతను కూడా సేవలో విడుదల చేయడం మనకు శ్రీ గురుధాం లోనే స్పష్టంగా తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో భీమిలి నుంచి విచ్చేసిన రాధాకుమారి, విజయవాడ వైద్యులు విఎస్ఎన్ రావు, ఎన్ శ్రీనివాసరావు, ఢిల్లీ నుండి వచ్చిన వెంకటేశ్వరరావులకు సత్కారాలు జరిగాయి.

సిరివెన్నెల కవితా గానం సిడి ఆవిష్కరణ

దివంగత పాటల రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన కవితలను గానంగా స్వరపరిచిన సిడిని జన్మదినోత్సవ సభలో ఆవిష్కరించారు. సిరివెన్నెల తనయుడు యోగేశ్వర్ స్వయంగా స్వరపరిచి గానం చేసిన ఈ సి డి ఆవిష్కరణలో సిరివెన్నెల సతీమణి పద్మావతి పురస్కారాన్ని అందుకున్నారు.

పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-కూచిపూడి : పోలియో మహమ్మారి వ్యాప్తి చెందకుండా శ్రద్ధతీసుకొంటున్న ప్రభుత్వానికి, వైద్య సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రజలు కూడాసహకరించితేలక్ష్యానికి చేరువై పోలియో రహిత సమాజం గా తీర్చిదిద్దుకోవచ్చునని కూచిపూడి ఎస్సై పి శిరీష అభిప్రాయపడ్డారు. కూచిపూడి రోటరీ క్లబ్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఆదివారం కూచిపూడి బస్టాండ్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అలాగే మొవ్వ పి.హెచ్.సిలో వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి శిబిరాన్ని ప్రారంభించారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గరనుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు అందరికీ పోలియో చుక్కలు విధిగా వేయించాలని వారు సూచించారు. కూచిపూడి బస్టాండ్లో నిర్వహించినఈ కార్యక్రమం లో ఎస్సై పి శిరీషతోపాటురోటరీ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ అరుణ్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు,రోటరీ సభ్యులు కత్తిక రామాంజనేయులు, కోనేరు మంజునాథ్, గారపాటి వెంకటరత్నం, గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ, పాల్గొనగా పెదపూడి ఏఎన్ఎం దగాని వసుంధర, అంగన్వాడీ కార్యకర్త టి.సుజ్ఞానం శిబిరానికి సహకరించారు.

కుటుంబరాజుకు సత్కారం

విశాలాంధ్ర, ఉయ్యూరు : సాత్విక్ యోగా, లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు చిందా వీరవెంకట కుటుంబరాజును సాత్విక్ యోగా గురువు కృష? ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం యోగాభ్యాసన కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దుశ్శాలువాలతో సత్కరించారు. యోగా గురువు కృష? మాట్లాడుతూ లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్ తరపున పలు సేవాకార్యక్రమాలు చేసి యోగా శిక్షణలో పాల్గొంటూ విస్తృత ప్రచారం చేస్తున్న కుటుంబరాజు ఇటీవల డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఆయనను సత్కరించడం సంతోషకరమన్నారు. శ్రీనివాస్, సుస్మిత తదితరులు పాల్గొని కుటుంబరాజుకు శుభా కాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర సోమవారం 22 డిసెంబరు 2025

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వినుకొండ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వార్డులో ఘనంగా పల్స్ పోలియో

విశాలాంధ్ర - వినుకొండ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు వినుకొండ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు ఆదివారం మూడో నెంబర్ బూత్, 21వ వార్డు, రణా హుస్సేన్ పంజా నందు 5 సంవత్సరాల పిల్లలకు 'పల్స్ పోలియో చుక్కల' కార్యక్రమంలో కో కస్టర్ ఇంచార్జ్ గోల్డ్ కరీముల్లా, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి , ఏఎన్ఎం సీత , 21 వ వార్డు అధ్యక్షులు తమ్ముంద్రు మణికంత ,178వ బూత్ కన్వీనర్ హుస్సేన్ భాష, 21 వ వార్డు సెక్రటరీ సద్దాం హుస్సేన్, సుబేదార్ షేక్ మస్తాన్ వలి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర- దుర్గి: మండలంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమానికి పరిశీలించేందుకు జిల్లా డిప్యూటీ డీయంఅండ్ హెచ్ఓ డాక్టర్ చార్లెస్ వెస్లీ దుర్గి మండలంలో పర్యటించారు. ఈసందరరేగా ఆయన ముటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కంచరగుంట,ముటుకూరు గ్రామాలలోని పల్స్ పోలియో బూతులను సందర్శించారు. అనంతరం చిన్నారులకు చుక్కలు వేసిన రికార్డు షీట్ ను ఆయన పరిశీలించారు.ఆయన బూత్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు.

కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

విశాలాంధ్ర - నరసరావుపేట : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

విశాలాంధ్ర- దుర్గి: మానవాళి క్రీస్తు మార్గం అనుచరణీయమని పునీత జోజప్ప చర్చి విచారణ గురువులు జి.అంతోని అన్నారు.క్రిస్టమస్ పర్వదినం సందరరేగా దుర్గి పునీత జోజప్ప దేవాలయంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందరరేగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ముందుగా విచారణ గురువులు అంతోని దివ్య పూజాబలి ప్రార్ధన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విశ్వాసుల సమక్షంలో పాధర్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి హ్యాపీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సందరరేగా విచ్చేసిన విశ్వాసులకు అన్నదానం నిర్వహించారు. సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు.సెమీ క్రిస్మస్ వేడుకలను చర్చి కమిటీ సదుపాయాలను కల్పించి పర్యవేక్షించారు.

పల్స్ పోలియో కేంద్రం ప్రారంభించిన యాగంటి

విశాలాంధ్ర- మాచర్ల : రెండు పోలియో చుక్కలు చిన్నారుల అంగవైకల్యాన్ని నివారిస్తుందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పోలియో చుక్కలు వేయించుకోవాలని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 15వ వార్డులో ఆయన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాగంటి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు ప్రతి ఒక్క చిన్నారి పోలియో చుక్కలు వేయించుకోవాలని, రెండు పోలియో చుక్కలు అంగ వైకల్యాన్ని నివారిస్తుందని, ఈ రెండు చుక్కలు బిడ్డని పోలియోనుండి రక్షిస్తుందన్నారు.కార్యక్రమంలో బండ్ల బ్రహ్మం,చందు గౌడ్, బండ్ల శ్రీను, రాయపాటి రాజకుమారి, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

పవర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : గురజాల

విశాలాంధ్ర- మాచర్ల : పట్టణంలో పవర్ ఫౌండేషన్ నిర్వాహకులు న్యాయవాది జీజే రావు సేవలు అభినందనీయమని ఏపీ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ వెలేార్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు అన్నారు. సొసైటీ కాలనీలోని పవర్ ఫౌండేషన్ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం దుప్పట్లు, 200 మంది కి అన్నదానం నిర్వహణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అప్పారావు మాట్లాడుతూ పవర్ ఫౌండేషన్ ద్వారా వికలాంగులను ఆదుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు జి జె రావు ఇప్పటికే తన ఫౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందన్నారు. ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించేందుకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పలువురు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ నిర్వాహకులు జీజే రావు మాట్లాడుతూ ఎన్నో కార్యక్రమాలను తన సొంత నిధులతో నిర్వహిస్తుండటం జరుగుతుందని, దాతల సహకారం లభిస్తే పట్టణంతో పాటు పలు గ్రామాలలో తన సేవలను విస్తరించేందుకు కృషి చేస్తానన్నారు. ఫౌండేషన్ కు సహకరించేందుకు సెల్ నెం. 7416834100 ను అందుబాటులో ఉంచినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పి మునెయ్య, దండు నాగేశ్వరరావు, కార్యదర్శి ఎన్. కోటయ్య మాస్టర్, ప్రోగ్రాం కన్వీనర్ సాంబశివరావు, హ్యూమన్ రైట్స్ సభ్యులు సైకం కృషా?రెడ్డి పాల్గొన్నారు.

దార్శనికుడు వైస్ జగన్

విశాలాంధ్ర- అమరావతి: పాలనాపరమైన సంస్కరణలు తీసుకొచ్చి రాష్ట్ర స్థితిగతులు మార్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక దార్శనికుడని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వై యస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అమరావతి మండలంలోని ధరణికోట గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా ఆయన ముద్ర కనిపిస్తుందని, ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తెచ్చిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని.అన్నారు. అనంతరం సీనియర్ నాయకుడు కొండవీటి శివ నాగేశ్వరరావు రావు విగ్రహాన్ని కి పూలమాలవేసి శ్రద్ధంజిలి ఘటించారు.కార్యాక్రమంలొ కొండవీటి.కొటేశ్వరరావు.ఎ వీరయ్య, ఆధం శ్రీనుతదితరులుపాల్గొన్నారు.

పోలియోరహిత రాష్ట్రమే లక్ష్యం

విశాలాంధ్ర-దుగ్గిరాల: రాష్ట్రాన్ని పూర్తిగా పోలియో రహితంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని పలువురు ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు.ఆదివారం దుగ్గిరాల,ఈమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు హాజరై పిల్లలకు పోలియో చుక్కలను వేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలో మొత్తం 3,604 మంది పిల్లలను గుర్తించడం జరిగిందని, మండలంలో మొత్తం 27 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అదేవిధంగా ట్రాన్సిట్ బూతును ప్రత్యేకంగా కంఠంరాజు కొండూరు ఆలయం వద్ద ఏర్పాటు చేయుగా, మొబైల్ బూతులు అందుబాటులో ఉంచారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, మండల తెదేపా అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్,ఆయా గ్రామాల సర్పంచులు,ప్రాథమిక వైద్యులు ఎండి అబ్దుల్ రహమాన్,ఏ.శ్రీవల్లి, సి.ఇందిర,షేక్ రహీ మున్నిష,హెల్త్ ఎడ్యుకేటర్ వంకదార సుబ్బారావు,సిహెచ్ఓ సునీత,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధిలో గ్రామీణ బ్యాంకుల కీలక పాత్ర : మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గత 14 సంవత్సరాలుగా దేశం సర్వోత్తముఖి అభివృద్ధి చెందే క్రమంలో గ్రామీణ రైతాంగం, ప్రజల ఆర్థిక అభివృద్ధికి కావాల్సిన విస్త ృతమైన ప్రణాళికలతో గ్రామీణ బ్యాంకులు చేయూతనందిస్తున్నాయని దాంట్లో బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల పాత్ర గణనీయమైనదని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రిటైరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం స్థానిక జెకెసి కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.
జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కలలు కంటున్న వికసిత్ భారత్ లక్ష్యాల కనుగుణంగా గ్రామీణ బ్యాంకులు శ్రమించి పనిచేస్తున్నాయని అభినందించారు. దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ఒక గ్రామీణ బ్యాంకు, జిల్లాల వారీగా అనుబంధ శాఖలుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను రైతుల, ప్రజల అవసరాల కోసం రుణాలు మంజూరు చేయటం ద్వారా గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నదని తెలిపారు. గ్రామీణ బ్యాంకుల ద్వారా ప్రజల మౌలిక అభివృద్ధికి కృషి చేసిన విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మన్ కె ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 7541 మంది సిబ్బందితో 351 శాఖలతో 1,27 వేల కోట్ల వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలకు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కావలసిన రుణాలతో పాటు ప్రత్యేకంగా మూడు లక్షల మహిళ సంఘాలకు కావలసిన ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు వివరించారు. విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు కె శివరామ ప్రసాద్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) ఎస్సార్ రఘునాథరెడ్డి, సిహెచ్ రాజారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాథ రావు ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ లక్ష్మీ నరసయ్య, ట్రెజరర్ పరమహంస రెడ్డి 13 జిల్లాల కమిటీల నాయకులు, కార్యవర్గ సభ్యులు, విశ్రాంత బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

హిందువులందరూ ఐకమత్యంగా మెలగాలి

విశాలాంధ్ర - వినుకొండ : హిందూ సమ్మేళన కార్యక్రమం ఆదివారం స్థానిక నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్పి గ్రౌండ్లో నిర్వహించారు. ఇది కులాలు, పార్టీలు, వర్గాలు, ఆచారాలు వేరైనా మనమంతా హిందువులం బంధువులం అనే నినాదంతో ఈ కార్యక్రమం మొత్తం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణంలోని 32 వార్డులలో ఉన్న అన్ని కులాలు నుండి హిందూ బంధువులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ చండీశ్వర శర్మజి స్వామీజీ మాట్లాడుతూ. చండీ అమ్మవారి గొప్పతనం గురించి మరియు వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దాన్ని యొక్క విశిష్టతను సభాముఖంగా తెలిపారు. అలాగే హిందువుల యొక్క గొప్పతనం, మన ఆలయాలను ధర్మాన్ని, మన ఆడబిడ్డలను, మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఉన్న సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ. హిందువులందరూ కలిసికట్టుగా అన్నదమ్ముల వలె కులాలు మతాలు బేధాలు లేకుండా ఏదైనా సమస్య వస్తే అందరూ ఒకే తాటిపై ఉంటే ఎంత పెద్ద సమస్య అయినా ఎదుర్కొనవచ్చు అని అన్నారు. విశిష్ట అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొని హిందూ సమ్మేళన కార్యక్రమం వినుకొండలో ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేయటం సంతోషదాయకమన్నారు. అలానే రాష్ట్రీయ స్వయం సేవక సంఘం యొక్క నిస్వార్థ సేవను కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్టతిథిగా విచ్చేసిన వినుకొండ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మరియు జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ. హిందువులందరూ ఐకమత్యంగా, తారతమ్య బేధాలు లేకుండా ఉండాలి మన ఆలయాలను రక్షించుకోవాలి అని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార ప్రముఖ వయా వాసు మాట్లాడుతూ. హిందూ సమ్మేళనం కార్యక్రమం హిందూ సంఘటనకు ఒక నిదర సినిమా అని చెప్పారు. అలానే హిందువులమంతా కలిసికట్టుగా ఏదైనా సమస్య ఉంటే ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మహిళా వక్తగా విచ్చేసిన పారెళ్ళ అనసూర్య మాట్లాడుతూ. మన ఆచార వ్యవహారాలు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని, అలానే పెద్దలను గౌరవించడం మన సాంప్రదాయాలను అనుసరిస్తూ మన కట్టు బొట్టు గురించి చక్కగా మహిళలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ వినుకొండ ఖండ ప్రముఖులు ఇమ్మడిశెట్టి మల్లికార్జున, గట్టుపల్లి కాశీ విశ్వనాథ్, హిందూ సమ్మేళన కార్యక్రమాల కార్యదర్శి కోట వెంకట ప్రకాష్ బాబు, విశ్వహిందూ పరిషత్ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, దేవాలయ కమిటీ పెద్దలు, వివిధ వ్యాపార అసోసియేషన్ సభ్యులు, అధిక సంఖ్యలో హిందూ బంధువులు, మహిళలు, పిల్లలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

మెరుగైన సేవలతో ఆర్టీసీకి మరింత మంచి పేరు: జోనల్ చైర్మన్

విశాలాంధ్ర - వినుకొండ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ ఎస్. సురేష్ రెడ్డి ఆదివారం వినుకొండ ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు డిపో మేనేజర్ జె. నాగేశ్వరరావు అధ్యక్షత వాహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ ఉద్యోగులు, గ్యారేజ్ కార్మికులు, ఔట్సోర్సింగ్ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ. అతి తక్కువ టికెట్ ధరలతో ప్రయాణికులను చేరవేస్తున్నది ఒక్క ఆర్టీసీ మాత్రమేనని ఆయన అన్నారు. ప్రైవేటు బస్ సర్వీసులు పండగలకు టికెట్ ధరలు పెంచుతూ ప్రజలను దోచుకుంటున్నారని, ఎటువంటి లాభాపేక్ష చూడకుండా ప్రయాణికులను చేరవేస్తున్నది ఆర్టీసీ మాత్రమే అన్నారు. 1977 నుండి ఆర్టీసీ సంస్థ ఎంతో క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నదని అన్నారు. కాగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కర్ణాటకలో, తెలంగాణలో కొంత విఫలమైందని, ఏపీలో మాత్రం స్త్రీ శక్తి పథకం సంస్థకు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిందన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంతో తమ ప్రయాణాలు కొనసాగిస్తున్నారని, రద్దీను అధిగమించేందుకు ప్రభుత్వం మరో 1300 ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నది అన్నారు. ఉద్యోగులు, కార్మికులు మరింత శ్రద్ధ పెట్టి ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మంచి సంకల్పంతో సమిష్టిగా పనిచేసి సంస్థకు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. తమ జోన్ పరిధిలో 27 డిపోలలో ఆయా డిఎం లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బస్టాండ్లలో పారిశుధ్యం మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ నిధులు కాకుండా. తాము సేకరించిన 27 లక్షల నిధులతో ఆయా డిపోలలో పారిశుద్ధ కార్మికులకు డ్రెస్సులు, డస్ట్ బిన్స్, లిక్విడ్స్, క్లీనింగ్ రబ్బర్స్ పంపిణీ చేస్తూ ఆయా డిపోలను మరింత శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఆర్టీసీ అధికారులు సమాజంలో గుర్తింపు ఉన్న వ్యక్తులను ఆహ్వానిస్తూ సూచనలు సలహాలు తీసుకుంటూ, బస్టాండ్లలో వసతులు కల్పించుకోవాలని సూచించారు. అలాగే కార్గో పార్సిల్ సర్వీసులు లాభాల బాటలో ఉన్నాయని, ప్రజలు బాగా ఆదరిస్తున్నారని, ఆయా డిపోలలో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రజలు కార్గో సర్వీసులు వద్దకు వచ్చినప్పుడు సిబ్బంది వారితో మర్యాదగా వ్యవహరించాలని కోరారు. కాగా నేడు ప్రపంచం మొత్తం భారత్ వైపే చూస్తున్నదని గతంలో అప్పుల కోసం విదేశాలను ఆశ్రయించేవారుమని, నేడు ఆ పరిస్థితి లేదని, ఆర్థిక పరిస్థితులు మరింత మెరుగు పడుతున్నాయని, మన ఆచారాలను, ఆలోచనలను ప్రపంచ స్థాయిలో మెచ్చుకుంటున్నాయన్నారు. డి పి టి ఓ అజిత కుమారి మాట్లాడుతూ. చైర్మన్ సురేష్ రెడ్డి ఉద్యోగులు, కార్మికుల పట్ల ఎంతో శ్రద్ధ గౌరవం చూపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వినుకొండ డిపోలో ఆయా విభాగాల్లో అంకితభావంతో పనిచేస్తూ గుర్తింపు పొందిన ఉద్యోగులను గ్యారేజ్ కార్మికులను, పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే చీరలు, స్వెటర్స్, డస్ట్ బిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల శ్రీనివాసరావు, కే సుబ్బారావు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి.సాంబశివరావు, ఎస్.కె ఖాజా. ఎన్ఎంయు నాయకులు ఆర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గీతమ్స్‌లో ప్రతిభా పరీక్షకు అనూహ్య స్పందన..

విశాలాంధ్ర - వినుకొండ : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ - 2025 ప్రతిభా పరీక్షను ఎం.కె.ఆర్ అండ్ కే.ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష నిర్వహించినట్లు పల్నాడు, ప్రకాశం జిల్లాల నుండి 1200 పైగా విద్యార్థినీ విద్యార్థులు హాజరైనట్లు గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి తెలిపారు. 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కాలువ కట్టపై ఉన్న గీతమ్స్ బ్లూమ్స్ పాఠశాల నందు 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సిద్ధార్థ నగర్ లోని గీతమ్స్ హైస్కూల్ నందు ఈ ప్రతిభా పరీక్ష జరిగిందన్నారు. ప్రతి క్లాస్ కు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు(2000,1500,1000) నగదు ప్రోత్సాహక బహుమతి మరియు మెమొంటోస్ అందించామని, నాలుగవ, ఐదవ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఫిరంగిపురంలో ఆదివారం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విజ్ఞానపురం సెంటర్లో జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విజ్ఞానపురం, శాంతిపేట, క్రీస్తునగర్, వసంత నగర్ తో పాటు గ్రామంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకును తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రా బాబు(డైమండ్ బాబు) కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరితో కలిసి ఆనంద ఉత్సవాలను పంచుకున్నారు. అదేగాక వేములూరిపాడు, తాళ్లూరు, సిరంగి పాలెం, తక్కెళ్ళపాడు, ఎర్రగుంట్లపాడు,బేతపూడి తదితర గ్రామాల్లో డైమండ్ బాబు స్థానిక నాయకులతో కలిసి పర్యటించి జగన్ జన్మదిన వేడుక కేక్ కటింగ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా డైమండ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రధానంగా అన్ని వర్గాల పేద ప్రజల అభ్యున్నతికి ఎనలేని సేవలందించిన మహా వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని అందరు గుర్తించుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కొనియాడారు.

పిల్లి మాణిక్యరావుకు హరిబాబు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులుగా పిల్లి మాణిక్యరావు టీడీపీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం (డీసీఎంఎస్)చైర్మన్ వడ్రాణం హరిబాబు పిల్లి మాణిక్యరావును మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ జిల్లా పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. అలాగే పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్ళే విధంగా ఆయన కృషి మరింత బలప్రదంగా సాగాలని కోరారు.

గెలుపును పంచడమే నిజమైన ఆట : డీసీపీ సరిత

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: క్రీడలంటే పతకాలు కాదని, గెలుపును పంచడమే ఆటకు నిజమైన నిర్వచనమని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డిసిపి సరిత అన్నారు. శనివారం స్థానిక వికాస్ నగర్ లోని వికాస్ గ్రౌండ్‌లో జరుగుతున్న భాష్యం ఒలంపస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీసీపీ సరిత మాట్లాడుతూ క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, జీవితంలో ఎదురయ్యే ఎన్ని సవాళ్లనైనా ఎదుర్కొనే శక్తినిస్తాయన్నారు. మన అనే భావన క్రీడా స్ఫూర్తి ద్వారా పెంపొందించబడుతుందన్నారు. ఇండియాకి వన్నెతెచ్చిన ఎంతోమంది క్రీడాకారులు మీకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న భాష్యం యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. తొలుత డీసీపీ సరిత భాష్యం స్పోర్ట్స్ మీట్ జెండాలను ఆవిష్కరించి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీసీపీ సరిత చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్ఈవోలు శివ, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లిక స్పయిన అధినేత డాక్టర్ నరేష్‌బాబుకు 'మూడు జాతీయ అవార్డులు'

జాతీయ స్థాయిలో ఒక ప్రముఖ వెన్నెముక చికిత్సా కేంద్రంగా 'మల్లికా స్పయిన్ సెంటర్' గుర్తింపు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ (ఐఓఏ)గౌహతిలో నిర్వహించిన 70వ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ జాతీయ సదస్సులో గుంటూరులోని మల్లిక స్పయిన్ సెంటర్ చీఫ్ ఆఫ్ స్పయిన్ సర్వీసెస్ అయిన డాక్టర్ జె. నరేష్‌బాబు మూడు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలకు గొప్ప గుర్తింపు తీసుకొచ్చారు. 'వెన్నునొప్పితో బాధపడే వారిలో ఎవరికి ఎండోస్కోపిక్ స్పయిన్ సర్జరీ సరైనది'అన్న అంశంపై చేసిన వినూత్న పరిశోధనకు గానూ డాక్టర్ నరేష్‌బాబుకు హెచ్‌కెటీ రజా గోల్డ్ మెడల్-2024(ఉత్తమ స్పయిన్ పరిశోధన)కు లభించింది. గువాహతిలోని సరుజజై స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ల సమక్షంలో ఈ అవార్డు అందుకున్నారు. అలాగే 'రోజువారీ జీవనశైలి కార్యకలాపాలు లంబార్ డిస్క్ ఆరోగ్యం, అరుగుదల, నడుము నొప్పి'పై ఎలా ప్రభావం చూపుతాయో విశ్లేషించిన పరిశోధనకు గానూ డాక్టర్ నరేష్ బాబుకు ఎస్‌పీ మండల్ గోల్డ్ మెడల్-2025(ఇన్నోవేటీవ్ అండ్ రేషనల్ ఆర్థోపెడిక్స్)వరించింది. ఈ అధ్యయనంలో 100 లంబార్ డిస్కులపై డైనమిక్ ఎంఆర్ఐ రేడియోమిక్స్ విశ్లేషణ చేయడం ద్వారా డిస్క్ డీజెనరేషన్‌ను శాస్త్రీయంగా ఆబ్జెక్టివ్‌గా వివరించారు. ఈ అవార్డును రాబోయే ఏడాది అహ్మదాబాద్‌లో జరిగే ఐఓఏ వార్షిక సదస్సు ప్రారంభోత్సవంలో అధికారికంగా అందుకుంటారు. అదేవిధంగా సర్వైకల్ స్పాండిలైటీస్ ద్వారా వచ్చే నరములపై ఒత్తిడి గురించి జరిపిన పరిశోధనకు ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్‌లో అత్యున్నత గౌరవంగా భావించే గోల్డెన్ జూబిలీ ఒరేషన్ అవార్డు-2025కు డాక్టర్ నరేష్‌బాబు అందుకున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పరిశోధనకు ఈ అవార్డు లభించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.డాక్టర్ నరేష్‌బాబు పరిశోధనలు రోజువారీ వెన్ను సమస్యల మూలాలను గుర్తించి వాటిని సమర్థవంతంగా పరిష్కరించటానికి అవసరమైన సూచనలు ప్రతిపాదించటం కేంద్రీకరించడమే కాక ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతలు, రోగి ప్రయోజనాలపై స్పష్టమైన దృష్టి కలిగి ఉన్నాయని పలువురు జాతీయ స్థాయి సీనియర్ ఆర్థోపెడిక్ నిపుణులు ప్రశంసించారు. ఈ మూడు జాతీయ అవార్డులు డాక్టర్ నరేష్‌బాబు వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా తెలుగు రాష్ట్రాలకు చెందిన గుంటూరులోని మల్లిక స్పయిన్ సెంటర్ జాతీయ స్థాయిలో ఒక ప్రముఖ వెన్నెముక చికిత్సా కేంద్రంగా గుర్తింపబడటం గర్వకారణమని పలువురు ప్రశంసిస్తున్నారు.